https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సార్ద్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 299 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం, ఆగస్టు.29, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

## 'నేను అందరికీ సోదరినే':

### సీఎం రేవంత్‌కు రాఖీ కట్టి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఆగస్టు 28:**ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ పరకాల నియోజకవర్గ వివాదంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన ఘాటు వ్యాఖ్యలు, ఆపై కాంగ్రెస్ క్రమ శిక్షణా కమిటీ చర్యలకు సిఫార్సు చేసిన నేపథ్యం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఉత్కంఠ వాతావరణం, విభేదాల వార్తల మధ్య రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ సీఎం నివాసానికి వెళ్లారు. అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కూడా ఆమె ఆత్మీయంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ.. "పండుగ వాతావర ణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. నేను అందరికీ సోదరినే. సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రంలోని మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తిని, ఆయురారోగ్యాల ను రేవంత్‌కు అందించాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వా దాలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలి" అని కొండా సురేఖ పేర్కొన్నా రు. కాగా, కూతురి కామెంట్స్, పార్టీ క్రమశిక్షణా నోటీసులతదనంతర పరిణామాల మధ్య కొండా సురేఖ నేరుగా సీఎంను కలవడం, రాఖీ కట్టి ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా సరికొత్త రాజీ మార్గానికి సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు.

### కర్ణాటకలో గోల్డ్ హంట్..

## దేవదుర్గ గనిపై భట్టి ఫోకస్..

**హైదరాబాద్,ఆగస్టు 28:**కర్ణాటకలోని దేవదుర్గ గని నుంచి పెద్ద ఎత్తున బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించ డానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా, దేవదుర్గ తాలూకా లింగదహళ్ళి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి, ఖనిజ అన్వేషణ ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. 136 సంవత్సరాల సుదీర్ఘ మైనింగ్ అను భవం ఉన్న సింగరేణి సంస్థ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ హక్కులను దక్కించుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమై బంగారం, రాగి విరివిగా లభిస్తే ప్రాంతీయంగా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి దక్కడంతో పాటు ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. పనుల పర్యవేక్షణ వేగవంతం చేసేందుకు సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఒక సైట్ ఆఫీస్‌ను, హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని సాంస్కృ తిక బంధం ఉందని, స్థానిక ప్రజల అండదండలతో ఈ ప్రాజెక్టును



విజయవంతం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేద్దామని కోరారు. సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, గతంలో తానుఇక్కడ సీఐగా పనిచేశానని, ఇప్పుడు సింగరేణి అధినేతగా బంగారు, రాగి నిక్షేపాల అన్వేషణ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు లింగదహళ్ళి చేరుకున్న భట్టి విక్రమార్కకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం, ఆయన లింగదహళ్ళిలోని చారిత్రక శ్రీ పరమానంద శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## నేపాల్‌కి దూసుకొస్తున్న మరో మహా ప్రళయం..?

చైనా, నేపాల్ సరిహద్దు ప్రాంతం అయిన సిచువాన్ ప్రావిన్స్‌లో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో నేపాల్‌లో వరద బీభత్సం ఇంకా తగ్గకముందే మరో పెను విలయం విరుచుకుపడనుందన్న హెచ్చరికలు యావత్ దేశాన్ని వణికిస్తున్నాయి. మూడు రోజుల క్రితం వచ్చిన ఆకస్మిక వరద (టశ్రీఖంష్ట్ర టశ్రీశీశీస) కంటే దాదాపు ఐదు రెట్లు అధిక తీవ్రత తో కూడిన మరో డెడ్లీ వరద ముంచుకొస్తోందని స్థానిక అధికారులు, పోలీసులు అత్యవసర ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. నదీ పరివాహక ఎగువ ప్రాంతాల నుంచి ఉప్పెనలా దూసుకొస్తున్న ఈ వరద మరో 20 నిమిషాల్లో లోతట్టు ప్రాంతాలను ముంచెత్తనుందని సమాచారం అందడంతో ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే రెడ్ అలర్ట్ప్రకటించారు. దీంతో స్థానిక ప్రజలు, యాత్రికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాల వైపు పరుగులు తీస్తున్నారు. తీవ్ర విపత్తు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రాణనష్టాన్ని నివారించేందుకు స్థానిక ప్రభుత్వం, భద్రతా దళాలు యుద్ధప్రాతిపదికన తరలింపు చర్యలు చేపట్టాయి. లోతట్టు నివాసాల నుంచి ప్రజలను వెంటనే ఖాళీ చేయిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు




తాజా వరద ముప్పు, భయానక వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు కొనసాగుతున్న సహాయక, గాలింపు చర్యలు (రెస్క్యూ ఆపరేషన్లు) ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో, జల ప్రళయం ఎలాంటి విధ్వంసం సృష్టిస్తుందో తెలియక ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

### సమస్యల పరిష్కారానికి

## అధికారులు స్పందించాలి

### రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి..:మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఆగస్టు 28:**ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి రాతపూర్వకంగా దరఖాస్తు చేసి వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించినప్పుడు అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. ప్రజలు తమ రోజువారీ కార్యక్రమాల్లో బిజీగా ఉంటారని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని అన్నారు. అధికారులు తమ పనితీరులో మార్పు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజా సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రజలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సమర్పించిన ఫిర్యాదులు, వాటిలో పరిష్కరించిన సమస్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై మంత్రి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.వాట్సాప్, ఈ-మెయిల్ దరఖాస్తులపై తక్షణ స్పందన.. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా వివరించి, తమ పేరు,




చిరునామా, ఫోన్ నంబర్‌తో సంబంధిత శాఖ అధికారులకు వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించుకోవచ్చని తెలిపారు. ఇలా వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే ప్రింట్ తీసుకుని పరిశీలించి, సంబంధిత సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ఒక సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తు చేసుకుని నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులకు గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను రెండు, మూడు రోజుల్లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై

## బీఆర్ఎస్ 'పోరుబాట'

హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై పోరుబాటకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈరోజు(శుక్రవారం) పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ మంత్రి.. నేతలకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసాలు చేసిందంటూ బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. వారం రోజుల పాటు వినూత్న నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, కాంగ్రెస్ హామీల వైఫల్యం, అవినీతిపై పోరాడాలని టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు కేటీఆర్ నిర్దేశం చేశారు. సెప్టెంబర్1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్‌తో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లనుంది



## భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు

ఢిల్లీ, ఆగస్టు 28: భారత్ – అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు.

భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ ఫర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక 'ఫైర్ అండ్ ఫర్గెట్' టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో



శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

### నేపాల్ వరదలు.. కొట్టుకొచ్చిన

## బంగారం, వెండి, డబ్బులు..



**న్యూఢిల్లీ,ఆగస్టు 28:**భారీ వర్షాలు, ప్రళయకారక వరదలతో నేపాల్ తీవ్రంగా విలవిలలాడుతోంది. కొండచరియలు విరిగిపడి, నదులు ఉ ప్పొంగడంతో వందలాది ఇళ్లు, మౌలిక వసతులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. అనేక ప్రాంతాల్లో జనాలు తమ సర్వస్వాన్ని కోల్పోయి వీధిన పడ్డారు. ఇలాంటి విపత్తు సమయంలో విపరీతమైన నష్టం, ప్రాణనష్టం వాటిల్లుతుండగా, మానవత్వంలోని రెండు విభిన్న కోణాలు బయటపడ్డాయి. ఒకవైపు వరద ప్రవాహంలో కొట్టుకొచ్చిన ఓ మహిళ మృతదేహం నుంచి కొందరు ఆభరణాలను దొంగిలించిన దారుణ ఘటన కలకలం రేపింది. నారాయణి నది ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం నుంచి కొందరు దుండగులు బంగారు కమ్మలను దొంగిలించగా.. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తమవ్వగా.. ఆ ఘటనకు కారణమైన ఇద్దరు వ్యక్తులను నేపాల్ పోలీసులు వెనువెంటనే అరెస్టు చేశారు. అయితే ఇదే సమయంలో మానవత్వాన్ని చాటిచెప్పే మరొక సంఘటన వెలుగుచూసింది. త్రిశూలి నది వరద ఉధృతికి మట్టితో కూడిన ఒక కబోర్డ్ కొట్టుకొచ్చింది. నిర్మల్ పర్సాయి అనే యువకుడు, అతని స్నేహితులు ఆ కబోర్డును తెరిచి చూడగా.. అందులో పెద్ద మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు లభించింది. ఆ అల్మారాలోని ఒక బిల్లుపై 'జై శ్రీ మహాలక్ష్మి గోల్డ్ అండ్ సిల్వర్ షాప్' అని రాసి ఉండటాన్ని వారు గమనించారు.

## నేపాల్ జల ప్రళయం.. గల్లంతైనవారి జాబితా విడుదల



నేపాల్ వరదల్లో గల్లంతైనవారి జాబితా విడుదలైంది. 33 దేశాల పర్యాటకులు గల్లంతయ్యారు. విదేశాలకు చెందిన 627 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. అత్యధికంగా 290 మంది భారతీయులు గల్లంతయినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. అమెరికా–65, ఉక్రెయిన్–53, మలేషియా–51, ఆస్ట్రేలియా–35, బ్రిటన్–33, కెనడా–25, సింగపూర్‌కు చెందిన 9 మంది గల్లంతయ్యారు. నేపాల్ జల విలయంలో మృతుల సంఖ్య 500 దాటింది.

ఇప్పటివరకు 538 మృతదేహాలను వెలికితీశారు. 1000 మందికిపైగా గల్లంతవ్వగా.. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. 85 మంది భారతీయులు సహా 117 మంది పర్యాటకులను నేపాల్ ఆర్మీ రక్షించింది. ఉత్తరప్రదేశ్‌లోని గండక్ నదీప్రవాహంలో మూడు మృతదేహాలు కొట్టుకొచ్చినట్లు ఉత్తరప్రదేశ్ అధికారులు వెల్లడించారు. నేపాల్‌ను దాటాక వరద ప్రవాహం భారత్‌లోకే వస్తుంది. దీంతో అక్కడి నుంచే ఈ మృతదేహాలు వచ్చాయని అధికారులు భావిస్తున్నారు.

## అందెల శ్రీరాములు నివాసంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు భేటీ



మహేశ్వరం, ఆగస్టు 28 (డీకే చాటింపు)తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి చేరుకుని వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై రాంచందర్ రావు , అందెల శ్రీరాములు తో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అందెల కుమార్తెలు రక్షాబంధన్ సందర్భంగా రాంచందర్ రావు కి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి సాదరంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 28 (డీకే చాటింపు)పవిత్రమైన రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని టీపీసీసీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్, మహేశ్వరం నియోజకవర్గ నాయకురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి రాఖీ కట్టి హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర పురోగతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి భగవంతుడు ఆయురారోగ్యాలు, సదా విజయాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులకు చిలుక ఉపేందర్ రెడ్డి శుభాకాంక్షలు



మహేశ్వరం, ఆగస్టు 28 (డీకే చాటింపు) రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి కి ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వేముల రేణుక గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సోదరీమణులు రాఖీలు కట్టి, ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లిఉపేందర్ రెడ్డి ఉమ్మడి ఆర్కే పురం డివిజన్ సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రతి సోదరి సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ, మాధవి, అరుణ, కవిత, లావణ్య, రజిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతాల ఆధారంగానే పదవులు


**న్యూఢిల్లీ:** భారత రాజకీయాల్లో వారసత్వం, కుటుంబ నేపథ్యం అనేది నాయకత్వ అర్హతగా మారిన తరుణంలో, భారతీయ జనతా పార్టీ మాత్రం కింది స్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకుడిగా ఎదిగే సిద్ధాంతానికే మొగ్గు చూపుతోంది. ఇటీవల ప్రకటించిన పార్టీ కొత్త జాతీయ కార్యవర్గంలో సైతం ఈ తరహా క్యాడర్–బేస్డ్ లీడర్‌షిప్‌కే అధిష్ఠానం పెద్దపీట వేసింది. కేవలం ఒక పొలిటికల్ ప్యాషన్‌క్రమశిక్షణ, భావజాలం పట్ల అంకితభావంతో పనిచేసే సాధారణ కార్యకర్తకు కూడా నంబర్–1 స్థానాన్ని అధిష్టించే అవకాశం కల్పించడమే తమ శ్రేణుల బలం అని బీజేపీ మరోసారి రుజువు చేసింది. ఈ గ్రాస్‌రూట్ మోడల్ కు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీనే అతిపెద్ద ఉదాహరణ. గుజరాత్‌లో ఆర్‌ఎస్ఎస్ ప్రచారక్‌గా, సాదాసీదా కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎదిగిన విధానం బీజేపీ సిద్ధాంతానికి నిలువెత్తు సాక్ష్యం. తాజాగా పార్టీ అత్యున్నత అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నితిన్ నబీన్ ప్రయాణం కూడా ఇందుకు భిన్నమైనది కాదు. యువజన మోర్చా స్థాయి నుంచి సుదీర్ఘకాలం పాటు క్షేత్రస్థాయిలో చెమటోడ్చి, కష్టపడి పనిచేసిన నైపుణ్యాన్ని గుర్తించే పార్టీ జాతీయ నాయకత్వ పగ్గాలను ఆయనకు అప్పగించింది. కొత్త జాతీయ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఎంపికైన రామ్ మాధవ్ , ఆల్ సెల్స్ కో కన్వీనర్‌గా స్థానం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతల ప్రయాణం ఆర్‌ఎస్ఎస్, ఏబీవీపీల పునాదుల మీదే సాగింది. రామ్ మాధవ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో క్షేత్రస్థాయి స్వయంసేవక్‌గా పొలిటికల్ డిప్లొమసీని, సిద్ధాంత పటిష్టతను నేర్చుకుని బీజేపీ జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారారు. అలాగే ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి విభాగమైన ఏబీవీపీ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి చేరుకున్నారు. ఇవి కేవలం ఉద్యోగ బాధ్యతలు కావు, సిద్ధాంతం పట్ల ఉండే 'ప్యాషన్'. అధికార మార్పిడి , పదవుల పంపకంలో వారసత్వ రాజకీయాల ను పూర్తిగా పక్కనపెట్టడం బీజేపీకి సంస్థాగతంగా కొన్ని ప్రధాన ప్రయోజనాలను తెచ్చిపెడుతోంది.

# రాఖీ బంధం..జన్మజన్మల అనుబంధం


**-సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ... -తోబుట్టువులు పుట్టినిల్లకు... -సోదరునికి రాఖీ కట్టిన మూడోవ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ... -మార్కెట్లలో విభిన్న రాఖీలు... -ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్లు తోటి డ్రైవర్లకు రాఖీలు కట్టి విధి నిర్వహణలో...**













నారాయణపేట,(డీకే చాటింపు): సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను నారాయణపేట జిల్లా ప్రజలు శుక్రవారం ఎంతో ఉత్సహంతో ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి..జీవితాంతం తనకు అండగా ఉండాలని కోరుకోవడం ఈ పండుగ ప్రత్యేకత..!రాఖీ కట్టిన సోదరుడు ఆమెకు రక్షణగా నిలుస్తానని భరోసా ఇవ్వడం ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడుతుంది.రాఖీ బంధం ..జన్మజన్మల బంధం..! సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీక సంప్రదాయానికి పెద్దపీట.రక్షా బంధనం ద్వారాకుటుంబాల్లో ప్రేమానురాగాలు,ఆత్మీయత మరింత పెరుగుతా యని పలువురు విశ్వసిస్తున్నారు. మార్కెట్లో ఆకర్షణీయమైన రాఖీలు అందుబాటులోకి రావడంతో కొనుగోలుదారుల్లో ఆసక్తి పెరిగింది. ఎంబ్రాయిడరీ, పూసలు,వెండి తదితరాలతో ప్రత్యేకంగా తయారు చేసిన రాఖీలకు డిమాండ్ కనిపిస్తోంది.నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పండుగ సందడి నెలకొంది.రాఖీల కొనుగోళ్లతో స్వీట్లు, పండ్లు దుకాణాల వద్ద రద్దీ నెలకొంది.అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండగతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల సందడి అధికంగా కాన వచ్చింది.

**తోబుట్టువులు పుట్టినిల్లకు..**

రాఖీ పండుగకు తోబుట్టువులు పుట్టినిల్లకు చేరుకొని తమ సోదరులకు రాఖీలు కట్టి నేను నీకు రక్ష... నీవు నాకు రక్ష.. మనమందరం దేశానికి రక్షగా ఉండా అనే దేశభక్తి భావాన్ని ఈ పండుగ చాటుతుంది. సోదరీ,సోదరుల మధ్య బాంధవ్యాల మాధుర్యాన్ని గుర్తు చేసే మహోత్తరమైన పండుగకు జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. తోబుట్టువులు పుట్టినిల్లకు చేరుకోవడంతో అన్ని గ్రామాల్లో మహిళల సందడి కాన వచ్చింది.

**మూడోవ వార్డు కౌన్సిలర్ కాకర్ల**

నారాయణపేట మున్సిపాలిటీలో మూడోవ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్ తమ సోదరుడు జంగిటి వెంకటేష్ కు రాఖీ కట్టి మిఠాయి తినిపించి హారతి ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు.

**సోదరులకు రాఖీ కట్టేందుకు...**

అటవీ శాఖలో కొల్లాపూర్ రేంజ్ లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న లిఖిత నారాయణపేటలో ఉన్న తమ ముగ్గురు సోదరులకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ కట్టి, మిఠాయి తినిపించి,సోదరుల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

**ఆర్టీసీలో విధి నిర్వహణలో రాఖి పండగ వేడుకలు...**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉండి తమ కుటుంబ సభ్యులతో రాఖీ పండుగను జరుపుకోలేని డ్రైవర్లు,కండక్టర్ల కోసం నారాయణపేట ఆర్టీసీ బస్టాండ్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.డిపో మేనేజర్ రేసు రాంమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లకు రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రయాణికులు,వారి బంధువులు కూడా పాల్గొని రాఖీ పౌర్ణమి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ ఆదేశానుసారం ఈ రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

# రీ--సర్వేను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి::జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల,ఆగస్టు28,(డీకే చాటింపు) జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ--సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు గ్రామాల రీ--సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ--సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ--సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రీ--సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు.భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు.రీ--సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ--సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో రీ--సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు--రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ (రె) , ఫారెస్ట్ , ఆర్ అ బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ జిల్లా అధికారులు , రెవెన్యూ మరియు సర్వే--ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో కష్టమే.. వేరే పార్టీలు చేర్చుకోవు

వరంగల్ , : వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో మొదటినుంచీ దూకుడు వైఖరి ప్రదర్శించే మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కుటుంబం.. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపైనే నేరుగా బహిరంగ తిరుగుబాటు బావుటా ఎగురవేయడం తెలంగాణ కాంగ్రెస్‌లో పెను ముసలానికి దారితీసింది. పరకాల పర్యటనలో సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని సీఎం పిలుపునిచ్చిన వెంటనే.. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ సీఎం రేవంత్‌పై తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష ఆశీస్సులు, సంపూర్ణ రాజకీయ మద్దతు లేకుండా కేవలం ఒక కుమార్తెగా ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇంతటి తీవ్రస్థాయి వ్యాఖ్యలు చేయడం అసాధ్యమని, ఇది పూర్తిగా కొండా దంపతుల వ్యూహాత్మక రాజకీయమే.ఈ దూకుడు వెనుక ఉన్న ప్రధాన కారణం పరకాల నియోజకవర్గంలో తమ పట్టును, వచ్చే తరం రాజకీయ వారసత్వాన్ని కాపాడుకునే తాపత్రయమే. గతంలో కొండా మురళికి ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపిస్తూనే, తమ కుమార్తె సుస్మితను పరకాల నుంచి బరిలోకి దించాలన్న పట్టుదలతో కొండా కుటుంబం ఉంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం రేవూరి ప్రకాష్ రెడ్డికి పరోక్షంగా మద్దతు ప్రకటించడంతో కొండా వర్గంలో అభద్రతాభావం తారాస్థాయికి చేరింది. అధిష్ఠానాన్ని, సీఎంను తీవ్రస్థాయిలో బెదిరించి, ఒత్తిడి తీసుకురావడం ద్వారానే తమ రాజకీయ డిమాండ్లను సాధించుకోవచ్చనే పాత పంథానే వారు మళ్లీ నమ్ముకున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ తరహా దూకుడు రాజకీయాలు కొండా కుటుంబ రాజకీయ భవిష్యత్‌కు చేటు తెచ్చే ప్రమాదం ఉంది. గతంలో వైఎస్సార్ మరణానంతరం వైఎస్సార్‌సీపీలోకి వెళ్లడం, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి అనుభవించి అక్కడా కేసీఆర్‌పై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌కు రావడం వంటి వరుస పార్టీ మార్పిడుల చరిత్ర వారికి ఉంది. క్రమశిక్షణారాహిత్యంతో సొంత ప్రభుత్వాలపైనే రచ్చకెక్కే నైజం ఉన్న నేతలను చేర్చుకోవడానికి విపక్ష బీఆర్ఎస్ లేదా బీజేపీ వంటి ఇతర పార్టీలు కూడా సుముఖంగా ఉండే అవకాశం లేదు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటే లేదా కేబినెట్ నుంచి తప్పిస్తే.. రాజకీయంగా ఒంటరిపాటు కావడం ఖాయమనే వాదన బలంగా వినిపిస్తోంది.ఈ మొత్తం వ్యవహారంలో కొండా కుటుంబం తీసుకుంటున్నది అత్యంత ప్రమాదకరమైన జూదమని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో ఉంటూనే సీఎం స్థాయి వ్యక్తిపై బరితెగించి ఆరోపణలు చేయడం వల్ల తాత్కాలికంగా మీడియా మైలేజ్ లభించినప్పటికీ, దీర్ఘకాలికంగా అది వారి రాజకీయ పునాదులకే గొడ్డలిపెట్టుగా మారే అవకాశం ఉంది. కొండా సురేఖ భవిష్యత్తు తేల్చేది ఆ లేఖేనా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సమయంలో మంత్రి కొండా సురేఖ స్వయంగా కల్పించుకుని, కూతురి వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ సీఎంకు క్షమాపణలు చెప్పి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.

# తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది?




హైదరాబాద్: తెలంగాణలో 2023 ఎన్నికల్లో ఎనిమిది శాసనసభ స్థానాలను గెలుచుకుని, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది లోక్ సభ స్తానాలను గెలుచుకుని సత్తాచాటిన భారతీయ జనతా పార్టీ ఇటీవలి కాలంలో చతికిల పడినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నాలుగు ఎంపీ స్థానాల నుండి గత లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది లోక్ సభ స్థానాలు అంటే 56 శాసనసభ స్థానాలలో ప్రభావం చూపించి గెలిచిన పార్టీ ఆ తర్వాత ఆ స్థాయిలో పుంజుకోక పోవడానికి కారణం ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గ్రూప్-1పై మాజీ సీఎం జగన్ సంచలన నిర్ణయం గతంలో బీజేపీ నేతలు, ప్రస్తుత బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావులు తీవ్ర విమర్శలతో ప్రభుత్వం మీద విరుచుకుపడేవారు. కానీ ఇటీవల కాలంలో వారు పూర్తిగా సైలెంట్ అయిపోయారు. అంతర్గత కలహాలతో పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి దూరంగా ఉంటున్నాడు. ఇక పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు ఉంటున్నారు. బండి సంజయ్ కుమారుడి మీద ఆరోపణలతో పాటు రఘునందన్ రావు అసైన్డ్ భూముల కొనుగోలు వ్యవహారం కూడా చర్చానీయాంశం అయింది. ఇది ఇలా ఉంటే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులతో అపాయింట్ మెంట్ ఇప్పించాలని, మహారాష్ట్ర సీఎంతో అపాయింట్ మెంట్ ఇప్పించి, ఆ ప్రభుత్వాన్ని తుమ్మిడిహెట్టి వద్ద 152 అడుగుల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించాలని రేవంత్ రెడ్డి పలుమార్లు డిమాండ్ చేయడం జరిగింది. కానీ ఆయన డిమాండ్లను సరైన రీతిలో తిప్పికొట్టకపోగా, దగ్గరుండి కేంద్ర మంత్రులను కల్పించి, హైదరాబాద్ మెట్రోకు నిధులు సమకూర్చే విషయమై మంతనాలు జరిపారు. కానీ ఇప్పటి వరకు నిధులు రాకపోగా, రోజుకు రెండు కోట్లు అదనంగా తెలంగాణ ఖజానా మీద భారం పడుతున్నది. మెట్రో రైలు స్వాధీనం విషయంలో రేవంత్ రెడ్డి వైఖరిని ఎండగట్టకుండా వదిలేయడం మూలంగానే మెట్రో విషయంలో తను చేసిన తప్పును కేంద్ర ప్రభుత్వం మీదకు నెట్టే ప్రయత్నం జరుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. షహజాద్ భట్టీ సంచలన వ్యాఖ్యలు ఈ పరిణామాలు ఇలా ఉంటే ఉత్తర తెలంగాణలోని ఒక ఎంపీ బీజేపీ నుండి కాంగ్రెస్ వైపు వెళ్లేందుకు పావులు కదుపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ పనితీరు మీద అసహనంతో ఉన్న ఆ ఎంపీ ఇటీవల ఒక ఏఐసీసీ నేతతో టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తుంది. రెండో సారి ఎంపీ అయినప్పటి నుండి కేంద్ర మంత్రి పదవి మీద కన్నేసిన సదరు ఎంపీ అది దక్కక పోవడంతో కనీసం రాష్ట్ర అధ్యక్ష్య పదవి అయినా వస్తుందని ఆశించారు. కానీ ఆ రెండూ దక్కక పోవడంతో కాంగ్రెస్ వైపు కన్నేసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆయన ఏఐసీసీ నేతకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు, వాటి పర్యావసనాలు, మంత్రులు, ఎమ్మెల్యేల తీరు మీద నివేదికలు పంపుతున్నట్లు సమాచారం. ప్రతి సారీ ఈ సారి బీజేపీ అధికారంలోకి రావడం గ్యారంటీ అని భావిస్తుంటే, ఏదో ఒక కారణంతో పార్టీ గ్రాఫ్ పడిపోతుందని బీజేపీ కార్యకర్తలు వాపోతున్నారు. త్వరలోనే తెలంగాణలో అధికారం లక్ష్యంగా బీజేపీ అధిష్టానం చర్యలు చేపట్టబోతుంది అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరి ఈ చిక్కుముళ్లను దాటుకుని ఎలా ముందుకు సాగుతారో వేచిచూడా

# డిజిటల్ కరెన్సీతో పాటు... ఫిజికల్ కరెన్సీకి తగ్గని డిమాండ్..!




**ముంబై** : దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నప్పటికీ.. నగదుపై ఆధారపడటం మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లకు భారీగా డిమాండ్ కొనసాగుతోంది. ఫలితంగా దేశంలో చలామణీలో ఉన్న కరెన్సీ నోట్ల సంఖ్య ఏకంగా 17,600 కోట్లకు చేరుకుంది. భారత కరెన్సీలో తక్కువ విలువ కలిగిన ?1, ?5, ?10, ?20, ?50, ?100, ?200, ?500 నోట్లు పెద్ద మొత్తంలో చలామణిలో ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్ము వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం దేశంలో సుమారు 17,600 కోట్ల కరెన్సీ నోట్లు ప్రజల వినియోగంలో ఉన్నాయి. అయితే, ఇది ప్రపంచ వ్యాప్తంగా చెలామణిలో ఉన్న డాలర్ నోట్లు 5600 కోట్ల కంటే ఇవి 3 రెట్లు, యూరో నోట్లు 3000 కోట్లు కంటే 6 రెట్లు అధికం కావడం గమనార్హం. జకార్తాలో జరిగిన బ్యాంక్ ఆఫ్ ఇండోనేషియా క్యాష్ మేనేజ్‌మెంట్ సదస్సులో ఈ వివరాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రపంచంలోని ఇతర ప్రధాన కరెన్సీలతో పోలిస్తే భారతదేశంలో చలామణిలో ఉన్న నోట్ల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉండటం ఆసక్తికరంగా మారింది. భారత్‌లో నగదు లావాదేవీల్లో తక్కువ విలువ కలిగిన నోట్ల వినియోగం అధికంగా ఉండటంతో.. వాటి అవసరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా పాత నోట్లు పాడైపోవడం, వినియోగానికి పనికిరాకపోవడం వంటి కారణాలతో వాటి స్థానంలో కొత్త నోట్లను ముద్రించాల్సి వస్తోంది. గణాంకాల ప్రకారం దేశంలో ఏటా దాదాపు 3,000 కోట్ల వరకు కొత్త కరెన్సీ నోట్లు ముద్రిస్తున్నారు. అదే సమయంలో పాడైన, చిరిగిన లేదా వినియోగానికి పనికిరాని సుమారు 2,100 కోట్ల నోట్లను ఏటా ఉపసంహరించి ధ్వంసం చేస్తున్నారు., ఇంటర్నెట్ బ్యాంకింగ్, కార్డులు వంటి డిజిటల్ చెల్లింపు విధానాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ.. దేశంలో నగదు వినియోగం
పూర్తిగా తగ్గలేదు. ముఖ్యంగా చిన్న మొత్తాల లావాదేవీలు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపారాల్లో నగదు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్న సమయంలోనే నగదు చెలామణి కూడా వృద్ధి చెందడం భారత ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఉన్న ప్రాధాన్యతను సూచిస్తోంది. దీంతో ఒకవైపు డిజిటల్ ఎకానమీ విస్తరిస్తుండగా.. మరోవైపు కరెన్సీ నోట్ల అవసరం కూడా కొనసాగుతోంది. నోట్ల ముద్రణ, పాత నోట్ల ఉపసంహరణ, వాటి స్థానంలో కొత్త నోట్లను ప్రవేశపెట్టడం వంటి ప్రక్రియలకు భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు, నిర్వహణ అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో కరెన్సీ నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం, నోట్ల జీవితకాలాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తోంది. డిజిటల్ చెల్లింపుల విస్తరణ కొనసాగుతున్నప్పటికీ.. దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు పాత్ర ఇప్పటికీ కీలకంగానే ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి

# కంగనా రనౌత్ - రాందేవ్‌బాబా తన బెడ్‌రూమ్ గాసిప్స్‌తో పాఠాలు చెప్పొద్దని ఎంపీ కౌంటర్..!



ముంబై: బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ప్రముఖ యోగా గురువు, పతంజలి సంస్థల సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ మధ్య ప్రస్తుతం తీవ్రమైన వాగ్వాదం చోటు చేసుకుంది. దేశంలోని యువతను ఉద్దేశించి కంగనా రనౌత్ గతంలో చేసిన జనరేషన్ గట్టర్ వ్యాఖ్యలతో ఇరువురు మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తన వ్యాఖ్యలను తప్పుపడుతూ, తన వ్యక్తిత్వాన్ని, గతాన్ని ప్రశ్నించిన బాబా రామ్‌దేవ్‌పై కంగనా రనౌత్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. ఈ వివాదంలో కంగనా రనౌత్ నేరుగా బాబా రామ్‌దేవ్‌కు తన వ్యక్తిత్వం గురించి నీతులు చెప్పవద్దని హితవు పలికారు. అంతేకాకుండా పతంజలి బ్రాండ్ తప్పుడు ప్రకటనల కేసులో 2024లో బాబా రామ్‌దేవ్ , ఆచార్య బాలకృష్ణను సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని గుర్తు చేశారు. తనపై ఎటువంటి మోసపూరితమైన ఆరోపణలు లేదా కేసులు రుజువు కాలేదని, కాబట్టి తన క్యారెక్టర్ గురించి మాట్లాడే అర్హత రామ్‌దేవ్‌కు లేదని చెప్పారు. గత నెలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్? వద్ద జరిగిన నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేక విద్యార్థి నిరసనల్లో ఉన్నాయి. ఈ నిరసనలకు సంబంధించిన కొన్ని వీడియోలను చూసిన తర్వాత కంగనా రనౌత్ సోష్ మీడియా వేదికగా తీవ్రమైన అసంతృప్తిని, అభ్యంతరకరమైన వ్యాఖ్యలను పోస్టు చేశారు. నిరసనలలో పాల్గొంటున్న యువత భాష, వారి ప్రవర్తన అసహ్యం కలిగించే విధంగా ఉన్నాయని కంగనా పేర్కొన్నారు. తల్లిదండ్రులపై ఆర్థికంగా ఆధారపడుతూ స్వేచ్ఛను దుర్వినియోగ చేస్తున్నారని మాదకద్రవ్యాల వాడకం, మద్యపాన అలవాట్లను గ్లోరిఫై చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర వృత్తిరమైన మహిళల జీవితాలను అనుసరించాలని భావిస్తున్న కొంతమంది యువ హిందూ మహిళలను ఉద్దేశించి, వారు ఆ స్వేచ్ఛను సంపాదించకుండానే వారిలా జీవించాలని చూస్తున్నారని విమర్శించారు. వారికి వ్యవస్థను అందించేందుకు ఏమీ లేదని, చదువులో రాణించలేరని, బాడీ కౌంట్ వంటి పాశ్చాత్య ధోరణులకు అలవాటు పడుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే అటువంటి ప్రవర్తన కలిగిన యువతను జనరేషన్ గట్టర్ లేదా వెస్ట్రనైజ్డ్ గట్టర్ అని పిలిచారు. ఇది దేశవ్యాప్తంగా పెద్ద వివాదానికి, విపక్షాల నుంచి తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఆ తర్వాత కంగనా రనౌత్ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను దేశంలోని యువత మొత్తాన్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని, కేవలం జంత్ మంతర్ నిరసనల్లో అసభ్యకరంగా ప్రవర్తించిన కొంతమంది వ్యక్తులను లేదా కొందరు మహిళలను మాత్రమే ప్రత్యేకగా ప్రస్తావించనని స్పష్టం చేశారు. కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన వారు తమను తాము కాక్రోచ్ అని పిలుచుకుంటే బొద్దింకలు మురికి కాలువలోనే జీవిస్తాయని కదా అని ప్రశ్నించారు. డ్రగ్స్ వ్యసనం, జూదం, బెట్టింగ, డార్క్ వెబ్ వంటి వ్యసనాల్లో ఉన్న యువతను ప్రశ్నించడం దేశ యువత మొత్తాన్ని అవమానించడం కాదని ఆమె సమర్థించుకున్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురు బాబా రామ్‌దేవ్‌ను కంగనా రనౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రశ్నించగా, ఆయన ఆమెపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ యువతను అవమానించేందుకు ఆమెకు ఉన్న అర్హతలు ఏంటని ప్రశ్నించారు." ఆమె అర్హత ఏంటి? ఆమె బాల్యం ఎలా గడిచింది? ఆమె యవ్వనం ఎలా సాగింది? ఆమె గత చర్యలు, విజయాలు ఎలాంటివి? ఇలాంటి వ్యక్తుల గురించి నేను మాట్లాడటానికి కూడా ఇష్టపడను. మన దేశ యువతను లేదా జన్‌జీని మురికికాలువ అని పిలవడం ఒక కలుషితమైన మనస్తత్వానికి నిదర్శనం. ఇది చాలా తప్పు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీ కూడా దీనిని గమనించాలి" ని అన్నారు. బాబా రామ్‌దేవ్ వ్యాఖ్యలు మీడియాలో ప్రసారమైన వెంటనే, కంగనా రనౌత్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యంత ఘాటుగా స్పందించారు. రామ్‌దేవ్ వ్యాఖ్యలు ఉన్న ఒక వార్తా కథనం స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ ఆమె నేరుగా రామ్‌దేవ్ వ్యక్తిత్వాన్ని, ఆయన సంస్థలపై ఉన్న ఆరోపణలను ఎండగట్టారు. " బాబాజీ, నా యువ్వనం లేదా బెడ్‌రూమ్ గురించి పగటి కలలు కనడం ఆపండి. కేవలం పుకార్లు, గాసిప్‌ల ఆధారంగా మాత్రమే ఎవరైనా ఊహించగలరు. కనీసం నాకు ఎప్పుడూ నకిలీ లేదా మోసపూరితమైన మెడికల్ క్లెయిమ్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు నుంచి తీవ్రమైన మందలింపులు రాలేదు. నా సమాధానాలు కఠినమైన వాస్తవాలై ఆధారపడి ఉంటాయి. ఊహాగానాలపై కాదు. కాబట్టి నాకు క్యారెక్టర్ పాఠాలు చెప్పకండి. నా క్యారెక్టర్ మీ కంటే చాలా చాలా మెరుగైనది. నా పేరు మీద ఎలాంటి ఫ్రాడ్ కేసులు నమోదు కాలేదు." అని అన్నారు. ఇలా వీరిద్దరి మధ్య సాగుతున్న వార్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కంగనా వ్యాఖ్యలపై బాబా రామ్‌దేవ్ ఒక్కరే కాదు చాలా మంది తప్పుపట్టారు. వారందరికీ కంగనా ఇదే స్థాయిలో కౌంటర్ ఇస్తున్నారు.

# తెలంగాణలో వేలాది ప్రైవేట్ ఆస్తులు 22ఏ నిషేధిత జాబితాలో చేరిక..!




హైదరాబాద్, : తెలంగాణ వ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో వేలాది మంది ప్రైవేట్ ఆస్తుల యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఇళ్లు, స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నట్టుండి రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరడంతో అమ్మకాలు, తనఖాలు, బదిలీలు నిలిచిపోయాయి. రెవెన్యూ రికార్డుల నవీకరణలో జరిగిన పరిపాలనా లోపాలే ఈ సంక్షోభానికి కారణమని తేలడంతో ప్రభుత్వం క్షమాపణలు చెప్పి, తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మరోవైపు, ఈ అంశంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్ ఆస్తులు, అసైన్డ్ భూములు, భూదాన భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను అక్రమ బదిలీల నుంచి కాపాడటమే దీని ముఖ్య ఉద్దేశం. అయితే, ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'భూ భారతి' విధానంలోకి మారే క్రమంలో, 2026 ఏప్రిల్‌లో రెవెన్యూ శాఖ నిషేధిత ఆస్తుల జాబితాను నవీకరించింది. ఈ ప్రక్రియలో అధికారులు సరైన పరిశీలన లేకుండానే జాబితాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపారు. ఒకే సర్వే నంబర్‌లో కొంత భాగం ప్రభుత్వ భూమి ఉంటే, ఆ సర్వే నంబర్‌లోని మొత్తం ప్రైవేట్ పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడంతో ఈ గందరగోళం తలెత్తింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాలతో పాటు, దశాబ్దాల క్రితం హుడా, హెచ్ఎండీఏ అనుమతులతో ఏర్పడిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు కూడా ఈ జాబితాలో చేరాయి. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లినప్పుడే తమ ఆస్తులు నిషేధిత జాబితాలో ఉన్నాయని యజమానులకు తెలియడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే సుమారు 6,000 కేసులు హైకోర్టులో నడుస్తున్నాయి. ఈ వ్యవహారంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, అధికారుల నిర్లక్ష్యం, పొరపాట్ల వల్లే ఇది జరిగిందని అంగీకరించారు. నిజమైన యజమానులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు తెలిపారు. సమస్య పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఫిర్యాదుల కోసం టోల్-ఫ్రీ నంబర్ (1800-599-4788) కూడా ప్రారంభించామని ప్రకటించారు. ఫిర్యాదు అందిన మూడు రోజుల్లో స్పందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న ఆస్తుల వివరాలను రెండు రోజుల్లో ధృవీకరించి, అవి ప్రైవేట్ ఆస్తులని తేలితే వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. "ఒక్క అంగుళం ప్రైవేట్ భూమికి కూడా నష్టం జరగనివ్వం" అని స్పష్టం చేస్తూ, దళారులను ఆశ్రయించవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఇప్పటికే మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 30, రంగారెడ్డిలో 4 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఈ పరిణామంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని, డిసెంబర్ 2023 నుంచి జాబితాలో చేర్చిన ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. జాబితా నుంచి పేర్లు తొలగించడానికి కొందరు అధికారులు కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు తెలంగాణ భవన్‌లో లీగల్ ఎయిడ్ సెల్‌ను ప్రారంభించారు. బీజేపీ నేతలు కూడా ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్దేశపూర్వకంగా ఏ ఒక్క ప్రైవేట్ ఆస్తిని జాబితాలో చేర్చలేదని, కేవలం పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. బాధిత యజమానులు తమ ఆస్తుల వివరాలను అధికారిక వెబ్‌సైట్లలో చూసుకోవాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్గాలను వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు

# వేధింపులు, దందాలు...చేస్తున్నారు?

హైదరాబాద్, : తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ంఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఊఓఆం) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (జఒఅ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమిషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమిషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో
40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# అంతరాష్ట్ర సమస్యల పరిష్కారానికి చర్చలే ప్రాధాన్యం!

చెన్నై, : తమిళనాడులోని మహాబలిపురం వేదికగా జరగనున్న 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం జరిగే ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులందరూ హాజరుకానున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించనున్నారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారంతో పాటు ఏపీ పునర్విభజన చట్టం అమలు, పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఈ సందర్భంగా చర్చించనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తయినా పునర్విభజన చట్టంలోని వివిధ అంశాలు ఓ కొలిక్కి తీసుకువచ్చే అంశాన్ని సీఎం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. షెడ్యూల్-9-10లోని సంస్థల విభజన, ఆస్తులు-అప్పుల పంపకం, పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారంపై చొరవ తీసుకోవాలని కేంద్రాన్ని కోరనున్నారు. రెవెన్యూ గ్యాప్, పన్ను సంబంధిత అంశాలను కీలకంగా ప్రస్తావించ నున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు.. దుగరాజుపట్నం పోర్టు, విశాఖపట్నం మెట్రో, విజయవాడ మెట్రో ప్రాజెక్టులు, రైల్వే కనెక్టివిటీ, విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల వంటి అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఇతర ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు, నిధులు, ఇతర సహకారం కోరనున్నారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానిస్తూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను కలుపుతూ సమగ్ర రవాణా వ్యవస్థ, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అవసరమని సూచించారు. దేశ జీడీపీలో దాదాపు 31% వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, 'వికసిత్ భారత్' నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక సూచన

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీల నీటిని మళ్లించవచ్చని, తద్వారా తమిళనాడు తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నదుల అనుసంధాన ప్రాజెక్టులకు కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. 12 ఏళ్లుగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన పూర్తికాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రకాశంలో ఫ్యాన్ రెక్కలు కకావికలం!



**ఒంగోలు,** : రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి. 2024 ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8నియోజకవర్గాల్లో 6 స్థానల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. అప్పటివరకు అధికారంలో వున్న వైసీపీ కేవలం రెండు చోట్ల మాత్రమే అతి కష్టం మీద గెలిచింది. ఒంగోలు పార్లమెంట్ స్థానంలో కూడా టీడీపీ జెండా ఎగరేసింది. ఇది అందరికీ తెలిసిందే. ఈ రెండేళ్ల కాలంలో టీడీపీ బలం ఏమాత్రం తగ్గిన దాఖలాలు లేవు. వైసీపీ పుంజుకున్న ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే ఘోర ఓటమి నుంచి వైసీపీ ఇంకా కోలుకోలేదు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి నాయకత్వం లేకుండా పోయిన పరిస్థితి కనిపిస్తుంది. ఒంగోలు పార్లమెంట్ కు కనీసం ఇంచార్జిని కూడా నియమించుకోలేని దీనస్థితిలో కొట్టు మిట్టాడుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాలుగు రోజులు హడావుడి చేసినప్పటికి ఇప్పుడు ఇటు వైపు తొంగిచూడటం లేదు. ఈసారి ఎన్నికల్లో కొత్తగా అభ్యర్థిని వెదుక్కోవాల్సిన దుస్థితి వుంది. ఇక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి వెళ్లిపోయాక కార్యకర్తలు ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. చుండూరి రవిబాబు ఇంచార్జిగా పనిచేస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులకు నమ్మకం కలిగించలేక పోతున్నాడు. కొండపి నియోజకవర్గంలో మరో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఇష్టం లేని కాపురం చేస్తున్నారు. మాటి మాటికీ పాత ఇంటి వైపు తొంగి చూస్తున్నారు. గిద్దలూరులో కుందూరు నాగార్జున రెడ్డి పరిస్థితి కూడా అంతే. ఆయనకు మార్కాపురం మీదనే మనసుంది. గిద్దలూరులో పోటీ చేస్తే గెలిచే అవకాశం ఉన్నప్పటికీ అన్నా రాంబాబు మార్కాపురం వదిలి పెట్టనని మంకు పట్టు పడుతున్నారు. ఎర్రగొండపాలెంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ఆదిమూలపు సురేష్ తలనొప్పిగా తయారయ్యాడు. దర్శిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ కు పార్టీలో సమస్య లేదు కానీ టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. కనిగిరిలో దద్దాల నారాయణను బలవంతంగా కొనసాగిస్తున్నారని పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. ఇకపోతే అద్దంకి నియోజకవర్గం వైసీపీకీ మింగుడు పడటం లేదు. 2019లో కూడా అక్కడ గొట్టిపాటి రవికుమార్ టీడీపీ జెండా ఎగరేశారు. ఇప్పుడు మంత్రిగా మరింత పట్టు సాధించారు.

ఇక్కడ వైసీపీకి సీజన్ కు ఒకరు చొప్పున ఇంచార్జిలు మారుతున్నారు. ప్రస్తుతం అశోక్ కుమార్ ఇంచార్జిగా వున్నారు. ఈయన కొనసాగుతారో, కొత్త ఇంచార్జి వస్తాడో కేడర్ కు తెలియదు. కొండపిలో కూడా వైసీపీకి ఒక ఇంచార్జి లేదు. పార్ట్ టైమ్ లీడర్ గా సురేష్ వ్యవహరిస్తున్నట్లు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఒంగోలు ఎంపీ సీటు ఖాళీగా వుంది. ఇలాంటి పరిస్థితిలో పార్టీ ఎప్పటికి కోలుకుంటుందో ఏమో అని వైసీపీ శ్రేణులు గొనుక్కుంటున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు



చెన్నై, : వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు."1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

# డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు జగన్

**విజయవాడ, : రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో స్పష్టమైన అక్రమాలు, అవకతవకలు జరిగిన ఆధారాలు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సీబీఐ విచారణకు ఒప్పుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీ డీఎస్సీ నియామక చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ప్రశ్నాపత్రం తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే అధికారి చేతిలో పెట్టారని జగన్ విమర్శించారు. స్వయంగా మంత్రి నారా లోకేశ్ సభలో ఈ విషయాన్ని అంగీకరించారని, ఇలా రెండూ ఒకే వ్యక్తికి అప్పగించడమే లీకేజీలకు, డీఎస్సీ స్కామ్‌కు బీజం వేసిందని ఆరోపించారు. దీనిపై పారదర్శకత కోసం సీబీఐ విచారణ జరిపించాల్సిందేనని అన్నారు.ప్రశ్నాపత్రాల తయారీ విభాగంలో పనిచేసిన నవీన్ అనే వ్యక్తికి డీఎస్సీలో మొదటి ర్యాంక్ రావడంపై జగన్ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం మొదట నవీన్‌కు ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని అంగీకరించి, ఆ తర్వాత సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌కు హాజరుకాలేదనే నెపంతో రెండో జాబితా నుంచి అతని పేరును తొలగించిందని విమర్శించారు. ఉద్యోగం రాలేదని నవీన్ కోర్టుకు ఎందుకు వెళ్లాడో సమాధానం చెప్పాలని, అసలు ఈ పేపర్ లీక్ నవీన్ ఒక్కడికే పరిమితమైందా లేక ఇంకా ఎంతమందికి చేరిందనే దానిపై సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అబద్ధాలు చెబుతోందని, చట్టసభల్లో ప్రతిపక్షానికి తగిన సమయం ఇవ్వకుండా, కౌన్సిల్‌లో మాట్లాడకుండా దాటవేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో తమ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అసలు డీఎస్సీ సమస్యను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సెంబ్లీకి హాజరుకాని వైఎస్ జగన్, వారానికో అంశంపై మీడియాకు వివరిస్తానని తెలిపారు. అందులో భాగంగా ఈవారం డీఎస్సీ, ఏపీపీఎస్సీపై మాట్లాడతానని పేర్కొన్నారు. " ఆూఅ, ఓఖఖూఅ అంశాలపై ఇవాళ మాట్లాడతాను. వీటికి సంబంధించి సాక్ష్యాలు, ఆధారాలు మీద్వారా ప్రజలముందు ఉంచుతాను. డీస్సీ విషయంలో లీకేజీ, అక్రమాలపై మేం ఇప్పటివరకూ ఏ అంశాలను అయితే ప్రజలముందు ఉంచామో, అవన్నీ వాస్తవేమని క్రమంగా ప్రభుత్వమే అంగీకరించే పరిస్థితిలోకి వచ్చింది. తప్పు చేశారు కాబట్టి, గింజుకుంటారే తప్ప, సీబీఐ విచారణకు మాత్రం ముందుకు రావడంలేదు." అని అన్నారు. అలాంటివి సభలో ప్రశ్నిస్తామని గ్రహించే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అన్నారు జగన్. "ఇవన్నీ గట్టిగా లేవనెత్తుతామనే మాకు ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడంలేదు. చివరకు ప్రతిపక్షం లేకుండానే సభను నడుపుతున్నారు. ప్రత్యర్థి జట్టు లేనిచోట, బౌలింగ్, ఫీల్డింగ్ లేకుండా, తండ్రీ కొడుకులు ఇద్దరూ బ్యాటింగ్ చేస్తున్నారు. తాము అద్భుతంగా చేశామని చెప్తున్నారు. ఆూఅ లీకేజీ, అక్రమాలపై చర్చకావాలంటూ నాలుగు రోజులపాటు శాసనమండలిని మా ఓఒఅలు స్తంభింపచేశారు. కాని, అక్కడ డిస్కషన్ చేయడానికి ముందుకు రావడంలేదు. ఎందుకు ఇనీబీనిఇతిశ్రీలో చర్చకు ఒప్పుకోలేదంటే, కారణం డీఎస్సీలో తప్పులు జరిగాయి కాబట్టి, సీబీఐ విచారణ చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది కాబట్టి, జరిగిన దానికి బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామాచేసి తప్పుకోవాల్సిన అవసరం కూడా ఉంది కాబట్టి." అని అన్నారు.**

డీఎస్సీ పరీక్షల ప్రశ్నల తయారీ?పరీక్ష నిర్వహణ రెండూ ఒకే అధికారి చేతిలో పెట్టినట్టు లోకేష్ స్వయంగా అంగీకరించారని జగన్ వీడియో ప్లే చేసి చూపించారు. తాము ప్రశ్నించిన కీలక అంశాల్లో ఇది కూడా ఒకటని గుర్తు చేశారు. తాము లేవనెత్తిన అంశాన్ని అంగీకరించడమే కాకుండా, తప్పేముంది అని దబాయించారని మండిపడ్డారు. "డీఎస్సీ పరీక్షలకు అవసరమైన ప్రశ్నల తయారీ అనేది ాఅఇఖీ డైరెక్టర్ బాధ్యత, డీఎస్సీ పరీక్షను నిర్వహించే బాధ్యత డీఎస్సీ కన్వీనర్‌ది. ఈ రెండూ, ఒకే వ్యక్తికి అప్పగించడం ద్వారా పారదర్శకతకు పాతరవేసి, లీకేజీకి స్వయంగా ద్వారాలు తెరిచారు. స్కాం ఇక్కడ నుంచే మొదలుపెట్టార్నది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రశ్నలు తయారుచేసే వ్యవస్థకు, పరీక్ష నిర్వహించే వ్యవస్థకు మధ్య ఉండాల్సిన చెక్స్ అండ్ బ్యాలెన్స్ ఎందుకు తొలగించారో దర్యాప్తు జరగాలి, అంతేకాదు, ఒకే వ్యక్తి చేతిలో రెండు కీలక బాధ్యతలు ఎందుకు పెట్టారో తేలాలి? అందుకే సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాం." అని అన్నారు. డీఎస్సీ ప్రశ్న పత్రాలు తయారు చేసే విభాగంలో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్‌కు ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందని జగన్ ప్రశ్నించారు. ఆయనికి ఉద్యోగం ఇవ్వకుండా, ఆయన లాగిన్ ఐడీని ఎందుకు బ్లాక్ చేశారని నిలదీశారు. అంతేకాకుండా ఆ వ్యక్తి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు రాలేదని బుకాయిస్తున్నారని అన్నారు. లీకేజీ ఆయనతోనే ఆగిపోయిందా ఆయన ద్వారా ఇంకా ఎవరికైనా చేరిందా అనేది తేలాలని డిమాండ్ చేశారు. అందుకే సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు." ఫస్ట్ ర్యాంకు వచ్చిన నవీన్‌కు ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు? ఫస్ట్ మెరిట్ లిస్టులో నవీన్ పేరు ఉంది, ఆ తర్వాత మళ్లీ దీన్ని మార్చి, నవీన్ పేరు తీసేసి, రెండో మెరిట్‌లిస్ట్ ఎందుకు తెచ్చారు?మరి నవీన్‌కు ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదంటే, తండ్రీ కొడుకులిద్దరూ ఒకే విషయాన్ని చెప్పారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు క్యాండిడేట్ రాలేదు కాబట్టి, పోస్టు ఇవ్వలేదని చెప్పారు. ఇదే విషయాన్ని కోర్టులో కూడా ఫైల్ చేశారు. గతంలో అధికారులచేత ఇదే చెప్పించారు. మరి నేను వారిద్దరినీ అడుగుతున్నా, ఐడీని బ్లాక్‌చేసి, కాల్‌లెటర్ పంపనప్పుడు, ఆ నవీన్ సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌కు ఎలా రాగలుగుతాడు? ఇదే విషయాన్ని ఆధారాలతో అతను హైకోర్టులో అఫిడవిట్ వేశాడు కదా? వీటికి అసెంబ్లీలో అబ్బా, కొడుకులిద్దరూ ఎందుకు సమాధానం చెప్పలేదు. మరి నవీన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి అని, ఆయకు క్వశ్చన్ బ్యాంకు యాక్సెస్ ఉందని, పరీక్షల్లో ఫస్ట్ ర్యాంకు వచ్చిందని, తేటతెల్లంగా కనిపిస్తా ఉన్నప్పుడు, లీకేజీ జరిగింది కాబట్టి, దాన్ని దాచిపెట్టాలి కాబట్టి, అతనికి ఉద్యోగం ఇస్తే గోల అవుతుంది కాబట్టి, ముందస్తుగానే తెలివిగా మెరిట్ లిస్ట్ మార్చి, పక్కనపెట్టేశారు. మరి ఇన్ని తప్పులు కనిపిస్తున్నప్పుడు సీబీఐ దర్యాప్తు జరగాలా? వద్దా?" అని నిలదీశారు.

# స్పాట్ అడ్మిషన్ల హడావిడి

హైదరాబాద్: ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో, జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో ఈ సీట్లు వేగంగా భర్తీ అవుతున్నాయి హైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు సుమారు 200 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. దీంతో క్యాంపస్ ప్రాంగణమంతా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారింది. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో ఈ సీట్లు వేగంగా భర్తీ అవుతున్నాయి. హైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు సుమారు 200 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. దీంతో క్యాంపస్ ప్రాంగణమంతా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారింది. కౌన్సెలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే జేఎన్టీయూ హైదరాబాద్‌లోని 26 సీట్లు, సుల్తాన్‌పూర్‌లోని 8 సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయి. ఇక జగిత్యాల కళాశాలలోని రెండు సీట్లలో ఒకటి భర్తీ అయింది. సీట్లు శరవేగంగా భర్తీ అవుతున్నాయని అడ్మిషన్ల డైరెక్టర్ బాలునాయక్ వెల్లడించార మంథని, సిరిసిల్ల, పాలేరు కళాశాలలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. శుక్రవారం) వనపర్తి, కోస్గి, మహబూబాబాద్ కళాశాలలకు అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం హైదరాబాద్ క్యాంపస్‌లోనే జరుగుతుందని అధికారులు తెలిపారు. సీట్ల కేటాయింపును ఈఏపీసెట్ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరీ మరియు ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా చేపడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులకు 'ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత' ప్రాతిపదికన అవకాశం కల్పిస్తారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, అవసరమైన ఫీజుతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని అధికారులు సూచించారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు తగిన ప్రాధాన్యం



**విజయవాడ,** : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు శాసనమండలిలో ఆర్టీఈ ప్రవేశాలపై సభ్యులు కావలి గ్రీష్మ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పేరాబత్తుల రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే ప్రక్రియను ప్రజాప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తోంది. దీని ఫలితంగా 2022-23 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు మొత్తం 1,04,046 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారు. పూర్తి పారదర్శకత కోసం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నాం" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రవేశాల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని లోకేశ్ గణాంకాలతో సహా వివరించారు. "2022-23 విద్యా సంవత్సరంలో కేవలం 2,203 మంది విద్యార్థులు మాత్రమే ఆర్టీఈ కింద ప్రవేశాలు పొందారు. కానీ, ప్రజాప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే, అంటే 2024-25లో, ఈ సంఖ్య ఏకంగా 29,000కు పెరిగింది. అదేవిధంగా, 2026-27లో 28,742 మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో సీట్లు లభించాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం" అని అన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దాని ఫలితంగానే అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు పెరిగాయని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆర్టీఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు

ఐదు బిల్లులకు ఆమోదం ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్ లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

# బోరుగడ్డ అనిల్ మెరుపు దీక్ష

**గుంటూరు:** తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నివాసం ముందు వైసీపీ సానుభూతిపరుడు బోరుగడ్డ అనిల్ కుమార్ సంచలన ఆందోళనకు దిగారు. తనను పార్టీ కార్యాలయం లోపలకు అనుమతించడం లేదని నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలతో అందరికీ షాక్ ఇచ్చారు. తాను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అభిమాని అని, ఆయన కోసం పనిచేసిన తనకు పార్టీలో కనీస గౌరవం లేకుండా చేస్తున్నారని బోరుగడ్డ ఫైర్ అయ్యారు. జగన్ కోసం పనిచేసిన తనపై 22 కేసులు నమోదు చేశారని, తన కంపెనీలు మూసివేతకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన భార్యతో కలిసి జగన్ నివాసం వద్ద బోరుగడ్డ బైఠాయించడంతో కలకలం చెలరేగింది. వైసీపీ అధినేత జగన్ రెడ్డి నివాసం, పార్టీ కేంద్ర కార్యాలయం ముందు అనూహ్యంగా బోరుగడ్డ అనిల్ కుమార్ భార్యతో కలిసి బైఠాయించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైసీపీ అభిమానిగా ఎన్నో త్యాగాలు చేసిన తాను అధినేతను కలుస్తానంటే పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

## దక్షిణ మధ్య రైల్వే (SnF) పరిధిలోని పార్లమెంట్ సభ్యుల వార్షిక సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఈ సమావేశం జరిగింది. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రైల్వే స్టేషన్ల నవీకరణ, ఆధునీకరణ పనులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే పూర్తవ్వాల్సిన ఖీజః, ఖీూః పనులతో పాటు కొత్తగా అవసరమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు (ఈూః), ఖీజః, ఖీూఃల నిర్మాణంపై, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ: గతంలో రైల్వే పనులు చేయాలంటే కేంద్రం - రాష్ట్రం కలిపి నిధులు ఖర్చు చేసేవి. అశ్విని వైష్ణవ్ గారు రైల్వే మంత్రి అయినా తరువాత ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారంతో వందశాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తుంది. ఇప్పుడు ఖీజః, ఖీూః, రైల్వే స్టేషన్లు, ఎంఎంటీఎస్ రైళ్లు, చివరికి అవసరమైన భూసేకరణ కూడా రైల్వే డిపార్టుమెంటు ద్వారా చేస్తున్నారు తప్ప ఆ భారం కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద పడకుండా చేస్తున్నారు. మీ అధికారులకు నేను కొన్ని సూచనలు చేస్తున్నాను: - రైళ్లవేగం అంచనా వేయలేక చాలామంది ప్రజలు రైలు పట్టాలు దాటుతూ ఆక్సిడెంట్ అయ్యి చనిపోతున్నారు. దీనిని నివారించడానికి తక్కువ ఎత్తులో ఉన్నా పర్లేదు కానీ సాధ్యమైనన్ని ఎక్కువ ఖీజః ల నిర్మాణం చేయాలి. ఎక్కువ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం అవసరం. - ఫతేనగర్ వద్ద రోజు వెయ్యిమంది రైలు పట్టాల మీద నుండి దాటుతూ ఉంటారు. ఇప్పటికి అక్కడ 45 మంది చనిపోయారు. అలాంటి వాటి వద్ద వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి. - మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 24 Fv' ýñ<' FO' ల నిర్మాణం జరుగుతుంది. అతిత్వరలో వీటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. - మేడ్చల్ ( 25 కోట్లు), మల్కాజిగిరి (26 కోట్ల) రెండు రైల్వే స్టేషన్లను అత్యాధునికంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. - కొన్ని స్పెషల్ ట్రైన్స్ కావాలని కూడా కేంద్రమంత్రి గారిని కోరాము. - ఖీజః లకు ఇరువైపులా నీళ్లు నిలిచి ఉపయోగించుకోలేక పోతున్నాం వాటికి కూడా శాశ్వతం పరిష్కారం చూపించాలని కోరుతున్నాం. - హైదరాబాద్ జనాభా రోజురోజుకు పెరుగుతోంది అందుకు అనుగుణంగా ఎంఎంటీఎస్ రైళ్లను, స్టేషన్లను పెంచాల్సిన అవసరం ఉంది. యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ రైలు పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మాణం చేసే ఆలోచన ఉంది. - ఆనంద్ బాగ్, అల్వాల్ వెంకటాపురంలో రెండు రైల్వే స్టేషన్లు నిర్మాణం చేయాలి. - బుల్లెట్ ట్రైన్లు మంజూరు అయ్యాయి కానీ రూట్ ఇంకా ఫైనల్ కాలేదు కాబట్టి మా భూమి పోతుందనే ఆందోళన చెందవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. - రాష్ట్రప్రభుత్వం ముందుకువచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# ఉనికి' కోసమే జగన్ ఆరాటం!



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. తాడేపల్లి ప్యాలెస్‌లో నిర్వహిస్తున్న వరుస నియోజకవర్గాల సమీక్షా సమావేశాల్లో కేడర్‌నుద్దేశించి ఆయన చేస్తున్న ప్రసంగాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీ, వార్డులో తప్పనిసరిగా నామినేషన్లు వేసి తీరాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్న తీరు.. పార్టీ బలమైన స్థితిలో ఉండి ఇచ్చే పిలుపులా కాకుండా, కనీస రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయంలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఒత్తిడి వెనుక బలమైన రాజకీయ భయం దాగి ఉంది. ఒకవేళ స్థానిక ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నిలబడకపోతే, క్షేత్రస్థాయిలో కేడర్ పూర్తిగా నిర్లిప్తతలోకి జారిపోయిందన్న స్పష్టమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితమైన తర్వాత, పార్టీ ఇంకా సజీవంగానే ఉందని నిరూపించుకోవడానికి చేపట్టే పర్యటనలు, రోడ్‌షోలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు అన్నీ ఒక్కసారిగా తేలిపోతాయి. ఎన్నికల్లో పోటీ లేకపోవడం వల్ల ప్రత్యర్థి పక్షాలకు ఏకగ్రీవాలు దక్కితే, అది పార్టీ నైతిక స్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందనే భయంతోనే ఓడిపోయినా పర్వాలేదు.. బరిలో నిలబడండి అనే నినాదాన్ని ఆయన ముందుకు తెస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల మానసిక స్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఐదేళ్ల అధికార కాలంలో సంక్షేమ పథకాల బటన్ల పంపిణీకి ఇచ్చిన ప్రాధాన్యత పార్టీకి అండగా నిలిచిన ద్వితీయ శ్రేణి నాయకులకు, సాధారణ కార్యకర్తలకు దక్కలేదనే అసంతృప్తి వారిలో బలంగా ఉంది. పాలనా వ్యవహారాల్లో అక్రమాలు, దందాల ఆరోపణలు ఎదుర్కొన్న పెద్దలు ఇప్పుడు సురక్షితంగా ఇళ్లకే పరిమితం కాగా, క్షేత్రస్థాయిలో ప్రత్యర్థుల నుంచి వచ్చే రాజకీయ ఒత్తిళ్లను, కేసులను తామే భరించాల్సి వస్తోందని కేడర్ ఆందోళన చెందుతోంది. గతంలో పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాకపోవడం, కొత్తగా సొంత జేబుల నుంచి లక్షలు ఖర్చుపెట్టి పోటీ చేసే ఆర్థిక స్తోమత లేకపోవడం కేడర్‌ను వెనుకడుగు వేసేలా చేస్తోంది. గ్రామస్థాయిలో ప్రత్యర్థులతో ఘర్షణ పడి ఆస్తులు, వ్యాపారాలను నష్టపోవడం కన్నా.. స్థానికంగా సర్దుబాటు రాజకీయాలు చేసుకోవడం లేదా మౌనంగా ఉండటమే మేలనే భావన వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో నాయకత్వం నుంచి ఎలాంటి రక్షణ భరోసా లభించనప్పుడు, కేవలం పార్టీ పరువు కాపాడటం కోసం తాము బలిపశువులం కాలేమనే చర్చ గ్రామాల్లో జరుగుతోంది.

కార్యకర్తల్లోని ఈ నైరాశ్యాన్ని గుర్తించినందువల్లే జగన్ వారిని ప్రత్యేకంగా పిలిపించి బతిమాలుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అగ్రనాయకత్వం తన ఉనికిని చాటుకోవడానికి చూస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నాయి

**ఏకగ్రీవం అనుకోవద్దు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రంగంలోకి దిగారు. రాష్ట్రంలో అన్ని స్థానాలకు పోటీచేయాలని, ఏ ఒక్క స్థానం ఏకగ్రీవం కాకూడదని ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జులకు ఆదేశాలిచ్చిన జగన్ రెడ్డి తాజాగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కొద్దిరోజుల్లో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో విజయం కోసం వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పోలీసులను ప్రయోగిస్తారని, వారిని ఎదుర్కొని యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారుప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని భావిస్తున్న ఆయన పార్టీ కేడర్ యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం ద్వారా ఎన్నికల్లో రాజీ లేని పోరాటం చేస్తామని సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని, ఈ కారణంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి ఓటేస్తారని జగన్ రెడ్డి భావిస్తున్నట్లు చెబుతున్నారు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జగన్ సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవాలుగా తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో గతంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. "పార్టీకి కార్యకర్తలే వెన్నెముక. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి, యుద్ధప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఏడాదిలో పాదయాత్ర రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మరోసారి తన పాదయాత్రపై ప్రకటన చేశారు. ఏడాది తర్వాత తాను పాదయాత్ర చేస్తానని, ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత వైసీపీనే అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందని, అయితే స్థానిక ఎన్నికల్లో అది కనిపించకుండా ఉండేందుకు పోలీసులను వాడుకుంటారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ

# పొలిటికల్ ఆడిటింగ్ పూర్తి
# విజయసాయిరెడ్డి పార్టీ టార్గెట్ ఇదే

**నెల్లూరు,** : రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. అయితే, వైఎస్సార్‌సీపీలో నంబర్ టూగా చక్రం తిప్పి, దేశంలోనే అగ్రశ్రేణి ఆడిటింగ్ మాస్టర్‌గా పేరొందిన విజయసాయిరెడ్డి.. కేవలం ప్రజాసేవ కోసమే కొత్త దుకాణం తెరుస్తున్నారంటే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. రాజకీయాల్లో సొంత పార్టీ నడపడం అంటే ఆర్థికంగా భారీ వ్యయంతో కూడుకున్న వ్యవహారమని తెలిసినా ఆయన ఈ అడుగు వేస్తున్నారంటే, ఆ పెట్టుబడి వెనుక అంతకుమించిన భారీ ప్రయోజనాలు, సరికొత్త లెక్కలు దాగి ఉన్నాయని స్పష్టమవుతోంది. ఈ సరికొత్త రాజకీయ ప్రయోగం వెనుక ప్రధానంగా వినిపిస్తున్న వాదన వ్యక్తిగత, వ్యాపార రక్షణ కవచం . గత ఐదేళ్ల పాలనలో విశాఖపట్నం భూముల వ్యవహారాలు, దసపల్లా భూ వివాదాలు, లిక్కర్ లావాదేవీలు, అనేక ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆయనపై లెక్కలేనన్ని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఫైళ్లు తిరగదోడే ప్రమాదం ఉండటం, మరోవైపు సీబీఐ, ఈడీ అక్రమాస్తుల కేసుల విచారణలు కొనసాగుతుండటంతో.. కేవలం సాధారణ పౌరుడిగా ఉంటే చట్టపరమైన ఉచ్చు బిగుస్తుందన్న భయం ఆయనను వెంటాడుతోందన్న ప్రచారం ఉంది. రేపు ఏ విచారణ సంస్థ దర్యాప్తు చేపట్టినా, రాజకీయ కక్షసాధింపు , కొత్త పార్టీ పెట్టినందుకే వేధింపులు అనే ముద్ర వేసి ప్రజాక్షేత్రంలో సానుభూతి పొందడానికి ఒక రాజకీయ పార్టీ హోదాను రక్షణ కవచంగా వాడుకోవాలన్నదే ఆయన మొదటి వ్యూహం కావొచ్చు. మరో బలమైన రాజకీయ కోణం బీజేపీ పెద్దల గేమ్ ప్లాన్ . ఢిల్లీలోని కమలనాథులతో విజయసాయిరెడ్డికి ఉన్న బలమైన సంబంధాలు అందరికీ తెలిసినవే. ఏపీలో కూటమి బలంగా ఉండటంతో



నేరుగా బీజేపీలో చేరడానికి సాంకేతిక, రాజకీయ ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు లేదా ఒక వర్గం అసంతృప్తి ఓట్లు వైఎస్సార్‌సీపీకి మళ్లీ గంపగుత్తగా పడకుండా నిరోధించేందుకు ఒక ప్రత్యేక టూల్ గా ఈ కొత్త పార్టీని రంగంలోకి దించుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తటస్థంగా ఉంటూనే, తెరవెనుక ఢిల్లీ పెద్దల ప్రయోజనాలకు అనుగుణంగా పావులు కదిపేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక మూడో కోణం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మైండ్ గేమ్. వైఎస్సార్‌సీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాబల్యం పెరిగి తనను పక్కనపెట్టిన నాటి నుంచి రగిలిపోతున్న విజయసాయిరెడ్డి.. తాడేపల్లి ప్యాలెస్‌కు గట్టి చెక్ పెట్టాలని చూస్తున్నారు. వైఎస్ కుటుంబానికి చెందిన నమ్మకస్తుడైన ఆడిటర్‌గా పార్టీలోని ప్రతి నాయకుడి ఆర్థిక మూలాలు, అంతర్గత బలహీనతలు, క్షేత్రస్థాయి నెట్‌వర్క్ ఆయనకు కొట్టినపిండి. కొత్త పార్టీ వేదిక ద్వారా వైఎస్సార్‌సీపీలోని అసంతృప్త నేతలను, ద్వితీయ శ్రేణి కేడర్‌ను తనవైపు తిప్పుకుని జగన్ ఓటు బ్యాంకును చీల్చగలనని బ్లాక్‌మెయిల్ చేసే ఎత్తుగడ కూడా ఇందులో దాగి ఉండవచ్చని పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించి క్షేత్రస్థాయిలో నిలబెట్టడం అనేది సాధారణ వ్యవహారం కాదు. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించడానికో లేక బేరసారాల కోసమో పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయిన చరిత్ర ఏపీలో ఎన్నో ఉన్నాయి. విజయసాయిరెడ్డి వేస్తున్న ఈ పాచికల వెనుక ఉన్న అసలు లక్ష్యం ? కేసుల నుంచి ఆత్మరక్షణ కోసమా, బీజేపీ రాజకీయ ప్రయోగమా లేక జగన్‌పై ప్రతీకారమా అన్నది ఆయన పార్టీ అధికారిక ప్రకటన చేసి మొదటి అడుగు వేసిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

రాయచోటి : తల్లిదండ్రులుమందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడిని రాయచోటి అర్బన్ పోలీసులు సకాలంలో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో గంగమ్మ ఆలయం సమీపంలోనివాసముంటున్న జయరాములు తన కుమారుడు లోకేష్‌ను మందలించడంతో బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు రాయచోటి అర్బన్ పోలీసులను ఆశ్రయించారు. అర్బన్ సీఐ వెంకట చలపతి ఆదేశాల మేరకు ఎస్ఐ చంద్రాయుడు సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ బాలుడి కదలికలను గుర్తించారు. చివరకు రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో బాలుడు ఉన్నట్లు గుర్తించి, ఎస్ఐ చంద్రాయుడు సమక్షంలో అతడిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు తల్లిదండ్రులకు పిల్లలను మనసు గాయపడేలా మందలించకుండా, వారి సమస్యలను అర్థం చేసుకుని ప్రేమగా మాట్లాడాలని సూచించారు. బాలుడిని సకాలంలో గుర్తించడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని సీఐ వెంకట చలపతి అభినందించారు .బాలుడిని త్వరగా గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకుఅప్పగించడంతో రాయచోటి అర్బన్ పోలీసులపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# అసెంబ్లీ బహిష్కరణ మైలేజ్.. డ్యామేజా?



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న తాజా నిర్ణయం మరోసారి చర్చకు దారితీసింది. రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు పార్టీ ఎమ్మెల్యేలు హాజరు కాకూడదని నిర్ణయించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల తర్వాత సభలో తమకు దక్కాల్సిన ప్రతిపక్ష హోదా విషయంలో న్యాయం జరగలేదన్నది వైసీపీ ప్రధాన వాదనగా ఉంది. ఈ అంశాన్నే కేంద్రంగా చేసుకుని అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని పార్టీ నిర్ణయించింది. 2024 ఎన్నికల్లో వైసీపీకి 11 అసెంబ్లీ స్థానాలు మాత్రమే దక్కాయి. కూటమి పార్టీలైన తెలుగుదేశం పార్టీ , జనసేన , బీజేపీ కలిసి భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. దీంతో శాసనసభలో వైసీపీ సంఖ్యాబలం గణనీయంగా తగ్గిపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే ప్రతిపక్ష హోదా అంశం ఆ పార్టీ రాజకీయ చర్చల్లో కీలకంగా మారింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభలో తమ పార్టీకి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని పలుమార్లు ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వం, కూటమి నేతలు మాత్రం ప్రతిపక్ష హోదాకు సంబంధించిన నిబంధనలు, సభలో పార్టీ బలాన్ని ప్రస్తావిస్తూ వైసీపీ వాదనను అంగీకరించడం లేదు. దీంతో రెండు వైపులా రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. అయితే అసెంబ్లీకి వెళ్లకుండా ఉండటం వల్ల వైసీపీకి రాజకీయంగా ఎంత మేరకు ప్రయోజనం కలుగుతుందన్నది ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాసనసభ ఒక ముఖ్యమైన వేదిక. నిరుద్యోగం, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ధరల పెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై అధికార పక్షాన్ని ప్రశ్నించే అవకాశం ప్రతిపక్ష సభ్యులకు ఉంటుంది. అలాంటి అవకాశాన్ని స్వయంగా వదులుకోవడం వల్ల పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు వైసీపీ తన రాజకీయ పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. అసెంబ్లీకి గైర్హాజరైనప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తల ద్వారా ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడం, ప్రజా సమస్యలను ప్రస్తావించడం కొనసాగించవచ్చు. సోషల్ మీడియా, బహిరంగ కార్యక్రమాలు, పార్టీ సమావేశాలను ఇందుకు ఉపయోగించుకునే అవకాశం ఉందిశాసనమండలిలో మాత్రం వైసీపీకి కొంత బలం ఉండటంతో అక్కడి వేదికను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఒకవైపు అసెంబ్లీకి దూరంగా ఉంటూ, మరోవైపు మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయడం అనే ద్వంద్వ వ్యూహం ఆసక్తిని కలిగిస్తోంది. ఇక వరుసగా సభకు గైర్హాజరైతే సభ్యుల హాజరుకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి. అయితే గైర్హాజరుపై అనుమతులు, సభా విధానాలు వంటి అంశాలు కూడా ఇందులో కీలకంగా ఉంటాయి. కాబట్టి కేవలం గైర్హాజరు ఆధారంగా సభ్యత్వంపై తక్షణ నిర్ణయం వస్తుందని భావించడం సరికాదు. మొత్తానికి వైసిపి అసెంబ్లి బహిష్కరణ నిర్ణయం ఆ పార్టీ రాజకీయ వ్యూహానికి పరీక్షగా మారింది. ప్రతిపక్ష హోదా అంశాన్ని ప్రజల్లోకి ఎంత బలంగా తీసుకెళ్తుంది, అసెంబ్లీకి దూరంగా ఉండటం వల్ల రాజకీయంగా లాభమా నష్టమా అన్నది కాలమే తేల్చనుంది. ప్రజా సమస్యలపై పోరాటానికి సభా వేదికను ఎంచుకుంటుందా, లేక బయట నుంచే ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తుందా అనేది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.

**వైసీపీ రికార్డు**

చట్ట సభలే ప్రజాస్వామ్య వేదికలు. అక్కడ అన్ని పక్షాలు కలిసి ప్రజా సమస్యల మీద చర్చిస్తాయి. అలాంటి వేదికలను బహిష్కరించడం అన్నది తొలి తరంలో జరిగేది కాదు, అసలు వాకౌట్లు కూడా అప్పట్లో తక్కువగా ఉండేవి. అయితే రాను రానూ రాజకీయం పెరిగి సభలకే డుమ్మా కొడుతున్నారు. ఇక దేశంలో శాసనసభ మొత్తాన్ని లేదా సమావేశాలను ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ పూర్తిగా బహిష్కరించడం అనేది ఎక్కడా లేదని అంటున్నారు. అదే సమయంలో ఇది రాష్ట్రాల వారీగా అక్కడి రాజకీయ పరిస్థితులు అధికార ప్రతిపక్షాల మధ్య వివాదాలు లేదా సభలో తమకు సముచిత గౌరవం దక్కలేదనే కారణాలపై ఈ బహిష్కరణలు ఆధారపడి ఉంటాయి. మరో వైపు చూస్తే భారతదేశంలో అసెంబ్లీలను బహిష్కరించే పార్టీలు ఉన్నా పాక్షికంగా పరిమితంగా జరిగిన సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. కొన్ని సందర్భాలలో ప్రతిపక్ష పార్టీలు నిరసనగా సభలకు దూరంగా ఉంటూ వచ్చిన నేపథ్యం ఉంది. అయితే ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీ మొత్తం అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతారాహిత్యంగా అధికార పార్టీలు విమర్శిస్తుంటాయి. సభలో చర్చల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, బహిష్కరణలు సరైనవి కాదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతుంటారు. ఏపీలో చూస్తే మూడు సందర్భాలలో ముగ్గురు నాయకులు అసెంబ్లీ బహిష్కరణ పిలుపు ఇచ్చారు. వారే ఎన్టీఆర్, జగన్ చంద్రబాబుగా చెప్పాలి మూడున్నర దశాబ్దాల క్రితం చూస్తే ఎన్టీఆర్ 1989లో విపక్షంలో ఉన్నారు. అయితే ఆయన పార్టీకి చెందిన వారు అంతా సభకు హాజరయ్యారు. అప్పట్లో ఉప నాయకులుగా చంద్రబాబు ఇతర నేతలు కలసి టీడీపీని అసెంబ్లీలో నడిపించారు. ఇక జగన్ అయితే 2017లో అసెంబ్లీకి రావడం లేదని ఒక దండం పెట్టి మరీ జనంలోకి పాదయాత్ర కోసం వెళ్లారు. అయితే జగన్ అప్పటికి మూడేళ్ళ పాటు అసెంబ్లీకి హాజరయ్యేవారు. చంద్రబాబు విషయం తీసుకుంటే ఆయన 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో సభలో తనకు అవమానం జరిగిందంటూ చంద్రబాబు అసెంబ్లీని బహిష్కరించి మళ్లీ అధికారంలోకి వస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేసి వెలువడిన సందర్భాన్ని రాజకీయ ప్రత్యర్థులు ప్రస్తావిస్తుంటారు ఇక అసెంబ్లీలను బహిష్కరించడం అన్న దానికి బీజం తమిళనాడులో జయలలిత హయాంలో పడింది అని చెప్పాల్సి ఉంటుంది. 1989 మార్చి 25న తమిళనాడు అసెంబ్లీలో జరిగిన ఘోర అవమానం కారణంగా ప్రతిపక్ష నేతగా ఉన్న జయలలిత సభను బహిష్కరించారు. డీఎంకే సభ్యుల దాడిలో అవమానానికి గురైన ఆమెమళ్ళీ ముఖ్యమంత్రిగా అడుగుపెడతాను అని భీష్మ ప్రతిజ్ఞ చేసి సభను వీడారు. ఈ సంఘటన ఆమె రాజకీయ జీవితంలో ఒక కీలక మలుపుగా నిలిచింది. ప్రజల్లో ఆమెకు సానుభూతి పెరిగింది. సరిగ్గా రెండేళ్ల తర్వాత 1991 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, తాను అనుకున్నట్టుగానే తమిళనాడు తొలి మహిళా పూర్తికాల ముఖ్యమంత్రిగా ఘనంగా అసెంబ్లీలో అడుగుపెట్టారు అయితే వైసీపీ మాత్రం 2024లో కొత్త అసెంబ్లీ ఏర్పాటు అయ్యాక అసెంబ్లీకి వెళ్ళడం మానుకుంది. ఆ పార్టీ తనకు 11 సీట్లు వచ్చినా ప్రధాన ప్రతిపక్ష పాత్ర కోరుతోంది. అయితే రూల్స్ మాత్రం అందుకు ఒప్పుకోవని స్పీకర్ ఆఫీసు చెబుతోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీకి వైసీపీ దూరంగా ఉంటోంది. ఇప్పటికి 26 నెలలు గడచిపోయినా వైసీపీ అసెంబ్లీ వైపు చూడడం లేదు, దీని మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని ప్రతిపక్షాలు బహిష్కరించడం సరికాదని అన్నారు. ప్రజా సమస్యలపై సభలోనే తేల్చుకోవాలని ఆయన అన్నారు. వైసీపీ తీరును తప్పుపడుతూ తన రాజకీయ జీవితం మొత్తంలో ఇలాంటివి చూడలేదని అన్నారు. దేశంలో కూడా ఈ రకమైన పరిణామాలు ఎక్కడైనా జరిగాయో లేవో కానీ ఈ విషయంలో వైసీపీది కొత్త రికార్డు అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు.

# ఏపీలోనూ 22 ఏ ప్రకంపనలు

**విజయవాడ,** : మాజీ ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ పూర్వ అధిపతి ఏబీ వెంకటేశ్వరరావు ఇటీవల ఏపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా 22ఎ నిషేధిత భూముల జాబితా పరిరక్షణ ఆందోళనల్లో చురుగ్గా పాల్గొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో తీవ్రమైన వేధింపులకు, సస్పెన్షన్‌కు గురై సత్యమేవ జయేతే అంటూ పోరాడిన ఆయన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలోకి చేరకపోవడం, పైగా పాలనా లోపాలపై గళమెత్తడం వెనుక అసలు ప్లాన్ ఏంటనేది ఆసక్తికర చర్చకు దారితీసిందిఏబీ వెంకటేశ్వరరావును టీడీపీ పార్టీలోకి చేర్చుకోనందుకే ఆయన అసంతృప్తితో విమర్శలు చేస్తున్నారు. తాను టీడీపీలో చేరాలని గతంలో అనుకున్నప్పటికీ సరైన స్పందన రాలేదని ఆయనే పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినా ఆయన తీసుకోలేదు. అందుకే ఆ తర్వాత ఆయన మరికొంత మంది ఇతరులతో కలిసి సెంటర్ ఫర్ లిబర్టీ అనే వేదిక ద్వారా 22ఎ నిషేధిత భూముల జాబితా కారణంగా నష్టపోతున్న లక్షలాది మంది ప్రజల హక్కుల కోసం క్షేత్రస్థాయిలో పోరాడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, రెవెన్యూ అధికారులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ స్థాయి నేతలకు అధికారుల వాస్తవాలు సరిగ్గా చేరవేడం లేదని ఆయన బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ భూముల సమస్య ప్రజా ఉద్యమంగా మారడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ఆయుధంగా దీనిని మలుచుకున్నారు. రోల్ బ్యాక్ 22ఎ పేరుతో ఉద్యమం చేస్తున్నారు. ఇక సొంత పార్టీ ఏర్పాటు ప్రకటన విషయానికి వస్తే, ఏబీ వెంకటేశ్వరరావు తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదో ఒక రాజకీయం వెనుక నడవడం కంటే సమాజంలో మార్పు కోసం, పౌర హక్కుల పరిరక్షణ కోసం తమ భావసారూప్యత కలిగిన వ్యక్తులతో కలిసి కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని ప్రకటించారు. అధికారం పొందేందుకు కాకపోయినా, ఒక బలమైన వాచ్‌డాగ్‌గా, ఒత్తిడి గ్రూప్‌గా పనిచేయడానికే ఈ నూతన వేదిక ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ ఇలాంటి మాజీ అధికారులను , సానుభూతిపరులను ఎందుకు దూరం చేసుకుంటోందనే ప్రశ్నకు రాజకీయ వ్యూహాలే సమాధానంగా కనిపిస్తున్నాయి. మాజీ అధికారుల స్వేచ్ఛా ప్రకటనలు ప్రభుత్వ నిర్ణయాలకు అవరోధంగా మారడం, లేదా పార్టీకి క్యాడర్ ఆధారిత నాయకత్వమే ప్రాధాన్యత కావడం ఇందుకు కారణం కావచ్చు. అదే సమయంలో, సుదీర్ఘకాలం ఇంటెలిజెన్స్ వైపు పనిచేసిన అనుభవం ఉన్న వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని నియంత్రించే లోపాలను పసిగట్టి వేలెత్తి చూపిస్తుండటంతో కూటమి సర్కారుకూ ఇది ఇబ్బందికరంగా పరిణమించింది. తన చట్టపరమైన పోరాటం ముగిసిన తర్వాత, సమాజంలో ఒక ఇండిపెండెంట్ లీడర్‌గా, ప్రజా సమస్యలపై పోరాడే సివిల్ సొసైటీ వాయిస్‌గా తనను తాను నిలబెట్టుకునేందుకు వేస్తున్న వ్యూహాత్మక అడుగుగా దీనిని చూడొచ్చు.

# పీటి వారెంట్ ను తప్పుపట్టిన కోర్టు

విజయవాడ, : మద్యం రవాణా టెండర్లలో జరిగిన అవకతవకల కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) చుక్కెదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కాసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డిలపై సిట్ అధికారులు దాఖలు చేసిన ప్రొడక్షన్ కమ్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, కారుమూరి సునీల్‌ను సిట్ నిందితులుగా చేర్చింది. అయితే, వీరిని అంతకుముందే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో సిట్ అధికారులు వీరిని పీటీ వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. అయితే, తమ రిమాండ్ చెల్లదంటూ రాజశేఖర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. రెండు రోజుల క్రితం సిట్ అధికారులు మళ్లీ కొత్తగా పీటీ వారెంట్‌ను దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన ఏసీబీ కోర్టు, ఆ వారెంట్‌ను తిరస్కరిస్తూ వెనక్కి పంపింది. ఇదే కేసుకు సంబంధించి మరో ముగ్గురు నిందితులు కె. ధనుంజయ రెడ్డి, పి. కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప బుధవారం విజయవాడ ఏసీబీ కోర్టు ఎదుట హాజరయ్యారు. సమన్లు అందిన తర్వాతే విచారణకు హాజరు కావాలని జ్యుడీషియల్ అధికారి ఎల్. తేజోవతి వారికి సూచించారు.

# భారత్, అమెరికా ఎన్నికల వ్యవస్థపై

## – ట్రంప్ కీలక వ్యాఖ్యలు



అమెరికా ఎన్నికల్లో ఓటరు గుర్తింపు, పౌరసత్వ నిబంధనలను కఠినతరం చేసేందుకు ప్రయత్నిస్తున్న డొనాల్డ్ ట్రంప్.. తక్షణమే 'సేవ్ అమెరికా యాక్ట్'ను ఆమోదించాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా ఎన్నికల వ్యవస్థలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల భారత్ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఎన్నికల నిర్వహణపై మా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుర్తింపు కార్డు లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారన్నారు. భారత్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 64.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారు. కేవలం ఒకటి శాతం కంటే తక్కువ మంది మాత్రమే మెయిల్ ద్వారా ఓటు వేశారు. భారత్‌లో ప్రతి ఓటరు దగ్గర తప్పనిసరిగా చెల్లుబాటయ్యే ఫొటో గుర్తింపు కార్డు ఉంటుంది. ఎన్నికల నిర్వహణపై భారత్‌ను ఓ ఉదాహరణగా తీసుకోవాలి. వెంటనే 'సేవ్ అమెరికా యాక్ట్'ను ఆమోదించుకోవాలి" అని సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో డొనాల్డ్ ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా ఎన్నికల్లో కఠిన నిబంధనలు అమలు చేయాలని గత కొన్నాళ్లుగా ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో భారత్, అమెరికా ఎన్నికల విధానాలను సరిపోలుస్తూ.. తన వాదనలకు బలం చేకూర్చుకునేందుకు యత్నిస్తున్నారు.

## ఎన్నికల సమయంలో పట్టుబడిన నల్లధనంపై


# ఏడాదిలోగా దర్యాప్తు పూర్తి చేయాలి



న్యూఢిల్లీ: ఎన్నికల్లో నల్లధనం ప్రభావం ప్రజాస్వామ్యానికి, చట్టబద్ధ పాలనా ప్రక్రియకు తీవ్ర ప్రమాదకరమని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఎన్నికల సమయంలో జప్తు చేసిన నల్లధనం, అక్రమార్జనలకు సంబంధించిన క్రిమినల్ కేసులపై సత్వరమే దర్యాప్తు జరగాలంటూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌ల ధర్మాసనం పలు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే బాహ్య అంశాలు ప్రజాస్వామ్య మూలతత్వాన్నే దెబ్బతీసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపింది. ఎన్నికల సమయంలో నమోదయ్యే ఇటువంటి కేసుల్లో ఏడాదిలోపే అధికారులు దర్యాప్తు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆ గడువులోగా దర్యాప్తు పూర్తికాకపోతే కారణాలను రికార్డు చేసి ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాలని పేర్కొంది. 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో బళ్లారిలో పట్టుబడిన భారీ నల్లధనానికి సంబంధించి కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధితులకు సత్వర విచారణను కోరే హక్కు ఉంటుందని, అది వారికెంతో విలువైన హక్కని సుప్రీం కోర్టు పేర్కొంది.

# అప్పుడు గుహాలు.. ఇప్పుడు బంకర్లు: ఉగ్రవాదుల కొత్త పన్నాగాలు..!

భద్రతా బలగాలకు చిక్కకుండా ఉగ్రవాదులు కొత్తకొత్త పన్నాగాలు పన్నుతున్నారు. ఉగ్రదాడులకు ముందు వారు దాక్కొనేందుకు గుహలకు బదులుగా బంకర్లను వాడుతున్నారు. జమ్మూకశ్మీర్ రాజౌరీలో సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు విస్తుపోయే విషయాలను గుర్తించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఉగ్రవాదులు తాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటున్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది. కొన్ని నెలల పాటు సరిపడా త్యావసరాలను అందులో నిల్వ చేసుకున్నట్లు బలగాలు వెల్లడించాయి. జోజి లా సొరంగ మార్గం పనులు పూర్తి ఉగ్రవాదులు గుహలు తాత్కాలిక బంకర్లకే పరిమితం కాకుండా దట్టమైన అడవుల్లో ఎక్కువ కాలం మన్నిక ఉండే పక్కా బంకర్ల నిర్మిస్తున్నారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఎక్కువకాలం అజ్ఞాతంలో ఉండేందుకు వీలుగా, ఆశ్రయం కోసం స్థానికుల మీద ఆధారపడకుండా ఉండేలా అవి ఉపయోగపడనున్నాయి. ఉగ్రవాదులు నక్కారనే ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా మే 22 నుంచి సీఆర్‌పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు ఆపరేషన్ షెరువాలీ పేరిట రాజౌరీలోని అటవీ ప్రాంతంలో గాలింపుచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రమూకలకు, బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఉగ్రవాదులు దట్టమైన అడవిలోకి పారిపోయారు. రాజౌరీలోని



గంబీర్ ముగ్లన్, డొరిమల్ ప్రాంతంలో ఉన్న హైడవుట్‌లో ఆశ్రయం పొందుతూ ఉండొచ్చని భద్రతా సిబ్బంది అనుమానిస్తున్నారు. ఉగ్రవాదులు తాము నక్కే ప్రదేశాల విషయంలో మార్పులు చేసుకుంటున్నారు. తమ హైడవుట్స్‌గా గతంలో గుహలను ఉపయోగించుకున్న ఆ మూకలు.. అండర్‌గ్రౌండ్ బంకర్లను వాడుతున్నారు. గతేడాది కశ్మీర్ లోయలోని కుల్గామ్ అడవుల్లో నిర్వహించిన సెర్చ్ అండ్ కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు ఈ విషయాన్ని గుర్తించాయి. అవన్నీ తాత్కాలిక నిర్మాణాలు. భూమిని తవ్వి, దుంగలతో వాటిని నిర్మించుకున్నారు. చత్రు ప్రాంతంలో 12 వేల అడుగుల ఎత్తులో ఈ ఏడాది ప్రారంభంలో కూడా అలాంటి బంకర్ ఒకటి భద్రతా సిబ్బంది కంటపడింది. ఒకేసారి నలుగురు ఉండేంత విశాలంగా అది ఉంది. కొన్ని నెలల పాటు సరిపడా త్యావసరాలను అందులో నిల్వ చేసుకున్నట్లు బలగాలు వెల్లడించాయి. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా సకల సౌకర్యాలతో ఉన్న కాంక్రీట్ బంకర్‌ను గుర్తించి దానిని పేల్చివేశారు. ఈ అటవీ ప్రాంతంలో అలాంటివి మరికొన్ని ఉండొచ్చని అనుమానిస్తోన్న సిబ్బంది.. వాటికోసం గాలింపు కొనసాగిస్తున్నారు.


# గనుల తవ్వకాలు : పర్యావరణ ధ్వంసం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించ డానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలి పోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం. భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.

గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతే కాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. జీవ వైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం.

అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం.

## హర్మూజ్‌లో చమురు రవాణాకు 'సీక్రెట్ మిషన్'.. ట్రంప్ వెల్లడి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రంగా మారాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కానీ, ఈ జలమార్గం తమ నియంత్రణలోనే ఉందని అగ్రరాజ్యం చెబుతోంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్‌లో చమురు రవాణా కోసం తాము రహస్య ఆపరేషన్‌ను నిర్వహించినట్లు వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకెవరికీ తెలియని ఓ విషయం చెబుతాను. మేం సీక్రెట్ మిషన్ చేపట్టి హర్మూజ్ మీదుగా


లక్షలాది బ్యారెళ్ల చమురు తరలించాం. ఈ విషయాన్ని ఇరాన్ కూడా ఇప్పుడే తెలుసుకుంటుంది. ఒక్క రాత్రే 22 నౌకలను తరలించాం. చిమ్మచీకట్లో లైట్లు లేకుండా రాడార్లకు చిక్కకుండా వాటిని సురక్షితంగా పంపించాం" అని అమెరికా అధ్యక్షుడు వివరించారు.

్యం మళ్లీ భీకర దాడులు దీంతో ట్రంప్ వ్యాఖ్యలు గందరగోళానికి దారితీశాయి. అవి ఏ దేశ నౌకలు, ఎక్కడినుంచి వెళ్లాయన్న వివరాలపై కూడా స్పష్టత లేదు. ఈ క్రమంలోనే అమెరికా సీనియర్ మిలిటరీ అధికారి ఒకరు దీనిపై స్పందించారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు అమెరికా ఎస్కార్ట్ ఇచ్చిన విషయాన్నే ట్రంప్ ప్రస్తావించినట్లు తెలిపారు. అగ్రరాజ్య మిషన్‌లో భాగంగా చమురు, వాణిజ్య నౌకలు హర్మూజ్‌ను దాటేందుకు అమెరికా గైడెడ్ నౌకలు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. గత నెలలో దాదాపు 70 నౌకలకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎస్కార్ట్‌గా వ్యవహరించినట్లు వార్తలు వచ్చాయి.

# వరల్డ్ వైడ్ వెబ్‌తో ప్రపంచమే కుగ్రామం!

ప్రపంచ మానవాళి అంతర్జాలంతో అనుసంధానం అయ్యింది. 1989లో కంప్యూటర్ శాస్త్రవేత్త టిమ్ బెర్నర్స్–లీ విప్లవాత్మకమైన "వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)"ను ప్రతిపాదించడం, ఆగష్టు 1991లో ప్రజలకు అందుబాటులోకి రావడం, 1993 నుంచి ఉచితంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించడం ఓ అద్భుత అంశం. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ రాకతో ప్రపంచం మన చేతి వేళ్ల దరికి చేరింది. అపారమైన జ్ఞానం మన ముంగిట నిలిచింది. కేవలం ఒక్క క్లిక్‌తో కావలసిన సమాచారం మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతున్నది. మానవాళిని అనుసంధానించే ఇంటర్నెట్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పోషిస్తున్న పాత్ర అనన్యసామాన్యం. సోషల్ మీడియా వేదికలు, సమాచార సేకరణ, నైపుణ్య వికాసం, వినోద పరిశ్రమ, ఈ–వ్యాపారాలు, హైపర్ టెక్స్ట్, గ్రాఫిక్స్, ఆడియో వీడియో, మల్టీ మీడియా, ఆన్‌లైన్ అద్భుతాలు లాంటి ప్రయోజనాలు సుసాధ్యం కావడానికి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పాత్ర అద్వితీయం. ఈ అత్యాధునిక ఆవిష్కరణను ప్రచారం చేయడానికి, వెబ్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏటా 01 ఆగష్టున అధికారికంగా "ప్రపంచ వరల్డ్ వైడ్ వెబ్ దినోత్సవం" లేదా "ప్రపంచ వెబ్ దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వెబ్ దినోత్సవం–2026 ఇతివృత్తంగా "ఎనర్జీ–అవేర్ వెబ్ అండ్ ఏఐ సిస్టమ్స్ ఫర్ సస్టేనబులిటీ" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఆవిష్కరణతో ప్రపంచ మానవాళికి సమాచార వితరణ, వాణిజ్యం, జ్ఞాన సముపార్జన లాంటివి చాలా తేలిక అయిపోయాయి. 1991 – 2004 మధ్య వెబ్ 1.0 వర్షన్ ఉండడం, నేడు వెబ్ 2.0 వర్షన్ వాడుకలో ఉన్నది. ఆధునిక మానవుడు వెబ్, అంతర్జాల వలయంలో మునిగి తేలుతున్నాడు. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 10 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే" కూడా పాటించడం ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి. సురక్షిత అంతర్జాల దినం–2026 ఇతివృత్తంగా "అందరు కలిసి సురక్షిత అంతర్జాలాన్ని నిర్మించుకుందాం" అనబడే అంశాన్ని తఈసుకున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, అంతర్జాల విచక్షణార హిత వాడకంతో అనేక ప్రమాదకర పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది.

# ట్రాన్స్ జెండర్ సవరణ చట్టం : హైకోర్టు విచారణలపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : ట్రాన్స్ జెండర్ సవరణ చట్టం–2026 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ చట్టంపై పరస్పర విరుద్ధమైన తీర్పులను నివారించడానికి, పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని కోరిన కేంద్ర ప్రభుత్వ పిటిషన్ పై కూడా నోటీసు జారీ చేసింది. ఇప్పటికే సుప్రీంకోర్టులో ఇటువంటి పిటిషన్ ఒకటి పెండింగ్ లో ఉన్నప్పటికీ పలు హైకోర్టులు విచారణ చేపడుతున్నాయని ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ వి.మోహన్ లతో కూడిన ధర్మాసనానికి వెల్లడించారు. ఈ చట్టం రాజ్యాంగ బద్ధతను సవాలు చేసే కేసులన్నీ ఒకే కోర్టులో విచారించాలన్న కేంద్రం అభ్యర్థనను అంగీకరించిన ధర్మాసనం బదిలీ పిటిషన్ పై నోటీసు జారీ చేసింది. రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ హైకోర్టులో తదుపరి విచారణలను నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. అన్ని పిటిషన్ లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయవచ్చని లేదా వాటిని ఏకీకృతం చేసి ఒకే హైకోర్టుకు అప్పగించవచ్చని కూడా ధర్మాసనం సూచించింది. కోర్టు సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాక, జూలైలో ఈ అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

# మార్కెట్లోకి కల్తీ పుచ్చకాయలు...

ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండేట్లే ఉన్నాయి. ఇంకా ఏప్రిల్ నెల రాకముందే పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం వంటి చల్లని పానీయాలతో పాటు శరీరానికి చలువ చేసే పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు.

వేడి నుంచి ఉపశమనం కలిగించే అలాంటి పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పీచు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ం, విటమిన్ అ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## డాక్టర్లు నాలుకను ఎందుకు పరీక్షిస్తారో తెలుసా?



మనం డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు ముందుగా చేసే పని 'నాలుక చూపించమని' అడగడం. ఇది ఏదో సాధారణ పరీక్ష అని మనం అనుకుంటాం, కానీ మన నాలుక మన శరీర ఆరోగ్యానికి ఒక అద్దం వంటిది. మనకు తెలియకుండానే లోపల పెరుగుతున్న ఇన్ఫెక్షన్లు, పోషకాహార లోపాలు, చివరికి క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా నాలుక రంగు మరియు ఆకృతిని బట్టి గుర్తించవచ్చు. ఆమె రోజూ ఉదయం లేవగానే అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటుంది కానీ, తన నాలుకలో వస్తున్న మార్పులను గమనించలేదు. అతనికి నాలుకపై ఒక చిన్న పుండు పడింది, అది వారం గడిచినా తగ్గడం లేదు. మనం సాధారణంగా నాలుకను కేవలం రుచి చూడటానికే వాడుతాం, కానీ అది మన శరీరంలోని అనారోగ్యాలను ముందే హెచ్చరించే ఒక 'అలారం' అని మీకు తెలుసా? రంగు మారినా, పగుళ్లు వచ్చినా లేదా వింతైన పూత కనిపిస్తున్నా.. అది మీ శరీరం పంపుతున్న అత్యవసర సంకేతం కావచ్చు. ఉదయం లేవగానే నాలుకపై పల్చని తెల్లటి పొర ఉండటం సహజం. కానీ, ఆ పూత మందంగా ఉండి, బ్రష్ చేసినా పోకపోతే అది 'ఓరల్ థ్రష్' (ఫంగల్ ఇన్ఫెక్షన్) కావచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో లేదా రోగనిరోధక శక్తి తగ్గిన వారిలో కాండిడా అనే ఈస్ట్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. మీ నాలుక అసాధారణంగా ఎర్రగా, ఉబ్బినట్లు కనిపిస్తే దానిని 'స్ట్రాబెర్రీ టంగ్' అంటారు. ఇది శరీరంలో విటమిన్ బి12 లేదా ఫోలిక్ యాసిడ్ లోపాన్ని సూచిస్తుంది. అలసట, చేతులు తిమ్మిర్లు రావడం వంటి లక్షణాలు కూడా దీనికి తోడైతే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది. సాధారణంగా నోటి పూత వారం రోజుల్లో తగ్గిపోతుంది. కానీ, నాలుకపై వచ్చిన పుండు రెండు వారాలు దాటినా తగ్గకుండా, నొప్పిగా ఉంటే అది ఓరల్ క్యాన్సర్ సంకేతం కావచ్చు. ముఖ్యంగా ధూమపానం, మద్యం సేవించే వారు ఇటువంటి మార్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి. నాలుక తన సహజ సిద్ధమైన గులాబీ రంగును కోల్పోయి పాలిపోయినట్లు కనిపిస్తే, అది శరీరంలో రక్తం తక్కువగా ఉందని (అనీమియా) చెప్పడానికి ఒక నిదర్శనం. ఐరన్ లోపం వల్ల ఎర్ర రక్త కణాలు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది. నాలుకపై లోతైన గీతలు లేదా పగుళ్లు ఉండటం సాధారణంగా ప్రమాదకరం కానప్పటికీ, అక్కడ ఆహార పదార్థాలు చేరి ఇన్ఫెక్షన్లకు దారితీయవచ్చు. అలాగే, పసుపు రంగు పూత ఉంటే అది జీర్ణక్రియ సమస్యలను లేదా నోటి పరిశుభ్రత లోపాన్ని సూచిస్తుంది. ఆధునిక వైద్యంలో ఎన్ని స్కానింగ్లు వచ్చినా, శారీరక పరీక్షలో నాలుకకు ఉండే ప్రాధాన్యత తగ్గలేదు.

# బాదం పప్పుల గురించి నిజాలు....



బాదం పప్పులు అనగానే మనకు గుర్తొచ్చేది సూపర్ ఫుడ్. జ్ఞాపకశక్తి పెరగాలన్నా, చర్మం మెరవాలన్నా బాదం తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. ఆరోగ్యానికి మంచివి కదా అని వీటిని అపరిమితంగా తీసుకుంటే మాత్రం శరీరానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీ శరీరంలో కొన్ని అసాధారణ మార్పులు కనిపిస్తే బాదం మీకు సరిపడటం లేదని గుర్తించాలి. జీర్ణ సమస్యలు: బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల రివర్స్ అవుతుంది. రోజుకు పరిమితికి మించి బాదం తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వీటిని మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. కిడ్నీలో రాళ్ల ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరిగితే, అది మూత్రపిండాల్లో పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు బాదానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం. బరువు పెరిగే అవకాశం: బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌లాగా కుప్పలు కుప్పలుగా తింటే శరీరంలో కేలరీల శాతం పెరిగి, బరువు తగ్గడానికి బదులు పెరిగే అవకాశం ఉంటుంది. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారు రోజుకు 5-10 పప్పులకు మించి తినకూడదు. అలెర్జీల పట్ల అప్రమత్తత: కొంతమందికి నట్స్ అంటే అలెర్జీ ఉంటుంది.

## అందరికి మేలు చేసే అవకాడో వారికి చాలా డేంజర్..



మనలో చాలా మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని అధికంగా తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు వెల్లడించారు. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అస్సలు తినకూడదు. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది. ఈ అవకాడోను తింటే బరువు ఈజీగా పెరుగుతారు. వారు మాత్రం అస్సలు తినొద్దు. సన్నగా ఉండే వాళ్ళు ఉంటే లావు అవుతారని నిపుణులు చెబుతున్నారు.

అవకాడో తిన్న తర్వాత దురదలు వస్తాయి ఇలాంటి వారు అస్సలు తినకండి. ఇంకా నోటి పుండ్లు కూడా వస్తాయి. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది.

## వివాదంలో చిక్కుకున్న సాయి దుర్గా తేజ్..!



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీసింది. మెగా హీరో సాయి దుర్గా తేజ్ స్వామివారిని దర్శించుకోవడానికి కాణిపాకం వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గెస్ట్ హౌస్‌లో ఉన్నారు. అయితే ఆగస్ట్ 22న జరగనున్న మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని సాయి ధుర్గా తేజ్ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. అయితే ఈ వేడుకలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో బయటకు రావడంతో నెటిజన్లు, భక్తుల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దేవుడి సన్నిధి, పవిత్రమైన పుణ్యక్షేత్ర ప్రాంగణాలలో ఇలాంటి పాశ్చాత్య సంస్కృతి వేడుకలు జరపడం ఆలయ సాంప్రదాయాలకు, నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని భక్తులు మండిపడుతున్నారు. కేక్ కటింగ్స్ చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఈ వ్యవహారంలో కాణిపాకం ఆలయ అధికారుల వైఖరిపై కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ భక్తులు ఆలయానికి వస్తే అనేక కఠిన నిబంధనలను అమలు చేసే అధికారులు, సినీ ప్రముఖులు,విఐపిల విషయానికి వచ్చేసరికి ఆ నిబంధనలను ఎందుకు పక్కన పెడుతున్నారంటూ భక్తులు నిలదీస్తున్నారు. ఆలయ గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేయడానికి అసలు అనుమతులు ఎలా ఇచ్చారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఒక న్యాయం, సెలబ్రిటీలకు మరొక న్యాయం అమలు చేయడం ఏంటని నెటిజన్లు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన పుణ్యక్షేత్రాల ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం కలిగించేలా ప్రవర్తించిన సాయి ధుర్గా తేజ్‌తో పాటు, అందుకు సహకరించిన ఆలయ పాలకమండలి అధికారులు కూడా భక్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# థ్రిల్ చేస్తున్న రివర్స్!

హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) నటిస్తున్న కొత్త సినిమా 'ది మేజ్'. ప్రియాంక, ప్రీతిక శ్రీనివాస్, కమల్ కామరాజు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి సమర్పణలో శ్రౌష కమల ఆర్ట్స్, యూఆర్ క్రియేషన్స్ బ్యానర్స్ పై డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ నిర్మిస్తున్నారు. దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలాయ్ రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. సోమవారం ఈ సినిమా నుంచి రివర్స్ టీజర్ రిలీజ్ చేశారు. తొలిసారి రివర్స్ టీజర్తో ఒక సరికొత్త ప్రయత్నం చేసి ఆకట్టుకుంటున్నారు ఈ చిత్ర దర్శక నిర్మాతలు.

హీరో మదిలో అనేక సంఘటనలు మెదులుతుంటాయి. ఎవరూ నమ్మని, తను మాత్రమే నమ్మే కొన్ని నిజాలు, వాటి రుజువుల కోసం అతను అన్వేషణ సాగిస్తుంటాడు. హీరో భ్రమపడుతున్నాడని ఇతరులు అనుకున్నవి నిజంగా భ్రమలేనా ?, లేక హీరో బలంగా నమ్మినట్లు వాస్తవాలా? ఈ ప్రయాణంలో హీరోను నమ్మి వెనక అండగా ఎవరు నిలబడ్డారు? అతను ఎలా గాయపడ్డాడు? హత్యల్ని ఆపే హోమిసైడ్ ఇంటర్వెన్షన్ టీమ్ ఎవరి కోసం ఇన్వెస్టిగేషన్ చేస్తోంది? వంటి అంశాలు టీజర్ లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. టీజర్ చివరలో హీరోను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్తుండటం మరింత ఆసక్తి రేపుతోంది. టీజర్ చివరి సీన్ తప్ప మొత్తం రివర్స్ లో ఉండటం ఒక సరికొత్త ప్రయత్నంగా చెప్పవచ్చు. మొత్తంగా ఈ రివర్స్ టీజర్ సినిమా మీద అంచనాలు పెంచుతోంది.






# 'అమీర్ లోగ్' ఎవరు?

అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన చిత్రం 'అమీర్ లోగ్'. రమణా రెడ్డి సోమ దర్శకుడు. ఎం.సి.హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి సంస్థ స్పిరిట్ మీడియా ఈ మూవీని తెలుగులో ఈనెల 21న రిలీజ్ చేయనుంది. ఈ నేపథ్యంలో సోమవారం దర్శకుడు రమణా రెడ్డి సోమ మీడియాతో ముచ్చటించారు. మూడేళ్ల క్రితం షార్ట్ ఫిల్మ్ తీశాను. అవుట్ పుట్ చూసి.. ఇలా కాదు.. ఇంకాస్త బాగా తీయాలని అనుకున్నాను. బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాకే సినిమా తీయాలని ఫిక్స్ అయ్యాను. పాడ్ కాస్ట్‌లో ఓ సారి మనోజ్ బాజ్‌పేయి మాట్లాడుతూ 'అమీర్ లోగ్' అని అన్నారు. అక్కడి నుంచి ఈ ప్రయాణం ప్రారంభమైంది. 'అమీర్ లోగ్' అనే టైటిల్‌ను ముందు ఫిక్స్ అయ్యాను. అక్కడి నుంచి అసలైన అమీర్ లోగ్ ఎవరు? అని రకరకాలుగా రాసుకున్నాను. ఓ బస్తీ, ముగ్గురు కుర్రాళ్లు అని కథను రాయడం ప్రారంభించాను. హైదరాబాద్ బస్తీని తెరపై అద్భుతంగా చూపించాలని అను కున్నాను. ఇలాంటి సినిమాకి అన్నీ సహజం గానే ఉండాలి. సెట్‌లు కూడా వేయలేం. బస్తీలోనే షూట్ చేయాలి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com